# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 292, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -22 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారీగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## టారిఫ్‌ల దెబ్బకు ఆ మాటే వినిపించట్లేదు..
## బ్రిక్స్ దేశాలపై మరోసారి నోరుపారేసుకున్న ట్రంప్




న్యూఢిల్లీ : 'బ్రిక్స్' దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతకొంతకాలంగా గుర్రుగా ఉన్న విషయం తెలిసిందే. కూటమి దేశాల పట్ల వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా అమెరికన్ డాలర్ స్థానంలో వేరే కరెన్సీ తెచ్చేందుకు ప్రయత్నిస్తే 150 శాతం సుంకాన్ని విధిస్తామని పలుసార్లు తీవ్రంగా హెచ్చరించారు. తాజాగా బ్రిక్స్ దేశాలపై మరోసారి ఆయన నోరు పారేసుకున్నారు. సుంకాలు విధిస్తామనగానే బ్రిక్స్ చెల్లాచెదురైపోయిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## సైంటిస్ట్ శరీరంలో 5 కిడ్నీలు..!
## వైద్యరంగంలో ఢిల్లీ డాక్టర్ల అద్భుతం



న్యూఢిల్లీ : భారత రక్షణ మంత్రిత్వ శాఖలో సైంటిస్ట్‌గా పనిచేస్తున్న 47 ఏళ్ల దేవేంద్ర బార్లెవార్ శరీరంలో ఇప్పుడు ఐదు మూత్రపిండాలు ఉన్నాయి. కిడ్నీలు చెడిపోతే ఒక్కసారి మాత్రమే డొనర్ దొరకడం పునర్జన్మ అనుకుంటే.. ఈ బార్లెవార్‌కు ఏకంగా మూడు సార్లు డొనర్లు దొరికారు. అంటే ఈ జన్మలోనే ఆయన మూడు పునర్జన్మలు పొందారన్న మాట. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బార్లెవార్ చాలా కాలంగా సీకేఎడీ(క్రోనిక్ కిడ్నీ డిసీజ్)తో బాధపడుతున్నారు. ఆయనకు రెగ్యులర్‌గా డయాలసిస్ అవసరం అయింది.

## అతిషికి ఢిల్లీ ముఖ్యమంత్రి
## రేఖా గుప్తా కౌంటర్



- ఇన్నేళ్లు ఏం చేశారో చూసుకోవాలని ఎద్దేవా
- ఒకరోజు కూడా గడవకముందే ప్రభుత్వంపై విమర్శలేమిటని ప్రశ్న
- తొలి కేబినెట్ సమావేశంలో ఆయుష్మాన్ భారత్‌ను అందుబాటులోకి తెచ్చామన్న ముఖ్యమంత్రి

## చంద్రబాబు ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను కేంద్రానికి వివరించారు




ఢిల్లీలో కేంద్ర వ్యవసాయమంత్రి శివరాజ్ సింగ్ తో రామ్మోహన్ సమావేశం

ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు

శివరాజ్ సింగ్ కు రైతుల కష్టాలు తెలుసన్న రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ : కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మిర్చి రైతుల అంశంపై నేడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కలిశారు. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. శివరాజ్ సింగ్ తో సమావేశం అనంతరం మిగతా..2లో

## ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టే
# తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే..?

ఆశల పద్దుకు వేళాయే.. ఈనెల 28న పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న కూటమి ప్రభుత్వం

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే
- రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు
- ఈ నెల 28న చట్ట సభలకు బడ్జెట్‌ను సమర్పించనున్నారు
- ఈనెల 25న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉండనుంది
- బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారు
- చంద్రబాబుతో సమావేశం తర్వాత.. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. అన్ని శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమావేశాలు



అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 24న ప్రారంభం కానున్నాయి. 28వ తేదీన ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. ఏపీ అభివృద్ధిలో మిగతా..2లో

## అతడి కథ ఒక స్ఫూర్తిదాయక జీవిత పాఠం: సీఎం చంద్రబాబు



- శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వలసవెళ్లిన వ్యక్తి
- వెదురుబుట్టలు, విసనకర్రలు తయారు చేసి అమ్ముతూ ఉపాధి
- హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ పోస్టును షేర్ చేసిన చంద్రబాబు

# కేసీఆర్ అలా చేయకపోయి ఉంటే చంద్రబాబుతో పంచాయితీ ఉండకపోయేది

రాయలసీమ ఎత్తిపోతల ద్వారా తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగింది

: రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

- జగన్‌కు కేసీఆర్ పంచభక్ష పరమాన్నం పెట్టారని రేవంత్ రెడ్డి విమర్శ
- తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగిందన్న ముఖ్యమంత్రి
- కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే పంచాయితీ ఉండకపోయేదన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు చంద్రబాబుతో పంచాయితీ ఉండకపోయేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రగతి భవన్‌లో జగన్‌ను అధికార లాంఛనాలతో ఆహ్వానించి, పంచభక్ష పరమాన్నం పెట్టారని విమర్శించారు.

## ఏటా మహిళలకు అలాంటి రెండు చీరలు ఇస్తాం



2లో

ఆడపడుచు వస్తే ఎలాంటి చీర పెడతామో అలాంటి నాణ్యత కలిగిన చీర ఇస్తామన్న సీఎం

మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్య

మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలన్న ముఖ్యమంత్రి

## ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన సోనియాగాంధీ



- మధ్యాహ్నం గంగారామ్ ఆసుపత్రిలో చేరిన సోనియా
- పొత్తికడుపు సమస్యతో ఆసుపత్రిలో చేరిన వైనం
- ఆరోగ్యం మెరుగుపడటంతో డిశ్చార్జ్ చేసిన వైద్యులు

## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?: షర్మిల



2లో

- గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై షర్మిల స్పందన
- రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దాలంటూ అభ్యర్థుల డిమాండ్
- ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన అవసరం ఏమొచ్చిందన్న షర్మిల

# భయపడను, తగ్గేది లేదు - చంద్రబాబు ఢిల్లీ మంత్రాంగంపై జగన్..!!

చంద్రబాబు ఢిల్లీకి వెళ్లింది అక్కడ సీఎం ప్రమాణ స్వీకారం కోసమైతే.. కలరింగ్ మరోలా

2లో

సీఎం చంద్రబాబు తాజా ఢిల్లీ పర్యటన పైన జగన్ స్పందించారు

మిర్చి యార్డుకు వెళ్లటం ఉల్లంఘనగా పేర్కొంటూ తన మీద నమోదు చేసిన కేసు పైన జగన్ రియాక్ట్

జగన్ పై కేసుతో మాజీ సీఎం జగన్ సహా ఎనిమిది మంది వైసీపీ నేతల పైన కేసు నమోదు

జగన్ నిబంధనలను ఉల్లంఘించి వెళ్తే.. అధికారులు సహకరించాలా అని ప్రశ్నించారు

మిర్చి రైతులకు బాసటగా వెళ్లినందుకు తమపై కేసులు పెట్టారని, మరి ఫిబ్రవరి 15న మీరు పాల్గొన్న మ్యూజికల్ నైట్‌కు ఎన్నికల కోడ్ అడ్డం రాలే



అమరావతి : ఏపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. మాజీ సీఎం జగన్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేసారు. సీఎం చంద్రబాబు తాజా ఢిల్లీ పర్యటన పైన జగన్ స్పందించారు. అదే సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా... మిర్చి యార్డుకు వెళ్లటం ఉల్లంఘనగా పేర్కొంటూ తన మీద నమోదు చేసిన కేసు పైన జగన్ రియాక్ట్ అయ్యారు. మిగతా..2లో

## అందరికీ రుణమాఫీ.. అదో అందమైన కట్టుకథ : హరీశ్‌రావు



హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారు అని హరీశ్‌రావు నిలదీశారు. మిగతా..2లో

## టారిఫ్‌ల దెబ్బకు ఆ మాటే వినిపించట్లేదు..
## బ్రిక్స్ దేశాలపై మరోసారి నోరుపారేసుకున్న ట్రంప్

మొదటి పేజి తరువాయి

'బ్రిక్స్ దేశాలు డాలర్‌ను నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అందుకు ప్రత్యామ్నాయంగా కొత్త కరెన్సీని సృష్టించాలనుకున్నాయి. డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని తీసుకొస్తే బ్రిక్స్‌పై 150 శాతం సుంకాలు విధిస్తానని నేను చెప్పగానే అందులోని దేశాలు పరస్పరం దూరం జరిగాయి. తర్వాత ఆ కూటమి మాటే వినిపించడం లేదు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

డాలర్‌తో ఆటలాడితే వాణిజ్య యుద్ధమే

డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీ తీసుకురావాలని బ్రిక్స్ దేశాలు ఆలోచిస్తున్నాయనే వార్తలపై ట్రంప్ గతంలో ఘాటుగా స్పందించారు. మోదీతో భేటీకి ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బ్రిక్స్ ఒక చెడ్డ ప్రతిపాదనను తెచ్చింది. దీనిని ఎవరూ అంగీకరించరు. డాలర్‌తో ఆటలాడితే 150 శాతం సుంకాలు విధిస్తానని నేను చేసిన హెచ్చరికతో ఇప్పుడు ఆ ప్రతిపాదన గురించి మాట్లాడేందుకు వారు (బ్రిక్స్ దేశాలు) భయపడుతున్నారు. ఒకవేళ ఈ ప్రతిపాదనను అమలు చేయాలని వారు అనుకుంటే మళ్లీ నా దగ్గరకు వచ్చి సుంకాలు వద్దని అడుక్కోవాల్సి వస్తుంది. ఈ మాట నేను చెప్పిన మరుక్షణమే బ్రిక్స్ అంతమైంది' అని ట్రంప్ పేర్కొన్నారు. అంతర్జాతీయ వాణిజ్యంలో కాని మరెక్కడైనా కాని అమెరికన్ డాలర్‌ను భర్తీ చేసే అవకాశం బ్రిక్స్‌కు లేదని, ఒకవేళ ఏ దేశమైనా ఆ ప్రయత్నం చేస్తే సుంకాలకు హలో చెప్పి అమెరికాకు గుడ్‌బై చెప్పాల్సి వస్తుందని స్పష్టంచేశారు. బ్రిక్స్ సభ్య దేశాలలో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజి ప్ట, ఇథియోపియా, ఇరాన్, ఇండోనేషియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఉన్నాయి. ఈ గ్రూపునకు ఉమ్మడి కరెన్సీ ఏదీ లేనప్పటికీ ఉక్రెయిన్‌తో యుద్ధం అనంతరం అనేక పశ్చి మ దేశాల నుంచి రష్యా ఆంక్షలను ఎదుర్కోవడంతో ఈ అంశంపై చర్చలు జోరందుకున్నాయి.

## సైంటిస్ట్ శరీరంలో 5 కిడ్నీలు..!
## వైద్యరంగంలో ఢిల్లీ డాక్టర్ల అద్భుతం

మొదటి పేజి తరువాయి

ఆ తర్వాత ఆయన తొలిసారి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించుకున్నారు. అప్పుడు ఆమె తల్లి అతనికి కిడ్నీని దానం చేశారు. ఆ కిడ్నీ ఓ ఏడాది పాటు పనిచేసింది. ఆ తర్వాత మళ్లీ డయాలసిస్ అవసరం ఏర్పడింది. దీంతో 2012లో ఆయన రెండో సారి కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయించుకున్నారు. రెండో సారి అతని బంధువుల్లో ఒకరు కిడ్నీ దానం చేశార. 2022 వరకు అంటే ఓ పదేళ్ల పాటు ఆ కిడ్నీ బాగా పనిచేసింది. అయితే బార్లెవార్ కోవిడ్ బారిన పడటంతో కరోనా వైరస్ ఆయన కిడ్నీపై ప్రభావం చూపించింది. దీంతో మరోసారి ఆయన కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌కు సిద్ధం అయ్యారు. ఈ సారి కిడ్నీ ఇచ్చేందుకు ఎవరు దొరకలేదు. 2023లో ఓ వ్యక్తి బ్రెయిన్ డెడ్‌తో మరణించడంతో ఆయన కిడ్నీ బార్లెబార్‌కు సరిపోలడంతో ఢిల్లీలోని ఫరీదాబాద్లో గల అమృత హాస్పిటల్ వైద్యులు మూడోసారి కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌కు సిద్ధం అయ్యారు. కానీ, ఈ సారి చాలా రిస్క్‌తో కూడుకున్న వ్యవహారం. బాడీ ఆ ఆర్గాన్‌ను తిరస్కరించడం, లేదా బ్లెడింగ్ వంటి సమస్యలు తలెత్తవచ్చు. పైగా ఇప్పటికే ఆయన బాడీలో నాలుగు కిడ్నీలు ఉండటంతో ఐదో కిడ్నీని ఎక్కడ పెట్టాలనే సవాల్ కూడా వైద్యులకు ఎదురైంది. అయినా కూడా అమృత హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్, యూరాలజీ డాక్టర్ అనిల్ శర్మ సాహసం చేసిన జనవరి 9 నాలుగు గంటల పాటు శ్రమించి బార్లెవార్‌కు ఆపరేషన్ చేశారు. అదృష్టవశాత్తు ఆపరేషన్ సక్సెస్ అయింది. ఆపరేషన్ తర్వాత 10 రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్న బార్లెబార్ తాజాగా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. కొత్తగా అమర్చిన కిడ్నీ బాగా పనిచేస్తోందని వైద్యులు తెలిపారు. ఈ ఆపరేషన్‌తో తనకు డయాలసిస్ చేయించుకునే బాధ తప్పిందని, తనకు కిడ్నీలు ఇచ్చిన దాతల రుణం తీర్చుకోలేనిదని బార్లెబార్ అన్నారు. ఓ వ్యక్తికి ఒక్కసారి మాత్రమే కిడ్నీ దొరకడం కష్టమైన రోజుల్లో దేవుడి దయవల్ల తనకు మూడు సార్లు దొరికిందని తెలిపారు. ఓ మూడు నెలల విశ్రాంతి తర్వాత బార్లెబార్ తన రోజు వారి పనులు సాధారణంగా చేసుకోవచ్చని వైద్యులు వెల్లడించారు.

## అతిషికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కౌంటర్

న్యూఢిల్లీ : మా ప్రభుత్వం ఏర్పడి ఒక్కరోజు కూడా గడవలేదని, కానీ అప్పుడే విమర్శలు చేస్తున్నారని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మండిపడ్డారు. కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆమ్ ఆద్మీ పార్టీ 13 ఏళ్లు ఢిల్లీని పాలించాయని, ఇన్నేళ్లు ఏం చేశారో చూసుకోవాలని హితవు పలికారు. కానీ తాము పీఠం ఎక్కి ఒకరోజు కూడా కాలేదు, తమపై విమర్శలు చేయడమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మొదటి రోజే తాము కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చామని వెల్లడించారు. దీంతో ప్రజలకు రూ.10 లక్షల మేరకు వైద్య సహాయం అందుతుందని తెలిపారు. ప్రజలకు రూ.10 లక్షల విలువ చేసే వైద్య సహాయాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ అమలు చేయలేదని విమర్శించారు. పదమూడేళ్లు ఏమీ చేయని వారికి తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో ఢిల్లీ తన హక్కులన్నింటినీ పొందుతుందని అన్నారు. ముందు మీరు మీ పార్టీ గురించి చూసుకోవాలని హితవు పలికారు. ఆమ్ ఆద్మీ పార్టీని ఎంతోమంది వీడాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కాగ్ నివేదికను అసెంబ్లీలో పెడితే అన్ని విషయాలు తెలుస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లీలో మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం అందించే పథకాన్ని మొదటి కేబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని బీజేపీ హామీ ఇచ్చిందని, కానీ మొదటి రోజు దానిని ఉల్లంఘించిందని మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిషి ఆరోపించారు. అతిషి విమర్శలకు ముఖ్యమంత్రి పైవిధంగా కౌంటర్ ఇచ్చారు.

## అతడి కథ ఒక స్ఫూర్తిదాయక జీవిత పాఠం: సీఎం చంద్రబాబు

హైదరాబాద్ : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టును పంచుకున్నారు. ఓ వ్యక్తి శ్రీకాకుళం జిల్లా నుంచి ఎన్నో ఏళ్ల కిందట హైదరాబాద్ కు వలసవెళ్లి అక్కడే వెదురు బుట్టలు, విసనకర్రలు, కొబ్బరి ఆకులతో పలు ఉత్పత్తులు తయారు చేస్తూ జీవిస్తున్న వైనాన్ని హ్యూమన్స్ ఆఫ్ హైదరాబాద్ అనే సోషల్ మీడియా హ్యాండిల్ పోస్టు చేసింది. ఈ పోస్టును షేర్ చేసిన ఏపీ సీఎం చంద్రబాబు... ఇది ఒక స్ఫూర్తిదాయక జీవితపాఠం అని కొనియాడారు. అతడి కథను పరిశీలిస్తే కష్టించి పనిచేసే స్వభావం, ఏపీ వాణిజ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. కానీ, అతడు సొంతగడ్డను వదిలి అవకాశాలను వెతుక్కుంటూ వేరే ప్రాంతానికి వెళ్లడం తనను విచారానికి గురిచేసిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఏదేమైనా ఆ వ్యక్తి పనితనం, ఆశావహ దృక్పథం బాగా నచ్చాయని... తన కలలను, కళను కలగలిపి వస్తువులుగా మలిచి జీవనం సాగిస్తుండడాన్ని ప్రగాఢంగా అభిమానిస్తున్నానని వివరించారు. "ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పునర్ నిర్మించడానికి, అవకాశాలను సృష్టించడానికి కృషి చేస్తోంది. ఆ వ్యక్తిలా నైపుణ్యం ఉన్న వారు స్వస్థలంలోనే ఉంటే ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తాం" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన సోనియాగాంధీ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. నిన్న ఆమె అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. పొత్తికడుపు సమస్యతో ఆమె ఆసుపత్రిలో చేరినట్టు గంగారామ్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పారు. సోనియా ఆరోగ్యం మెరుగుపడటంతో ఆమెను వైద్యులు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. సోనియాగాంధీ గత ఏడాది డిసెంబర్ లో 78వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. గత ఏడాది ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్న సోనియా... లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయకుండా రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆమె కుమార్తె ప్రియాంకాగాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. వయనాడ్ ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఎంపీగా గెలుపొందారు. రాహుల్ గాంధీ రాయబరేలీ నుంచి లోక్ సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## అందరికీ రుణమాఫీ..
## అదో అందమైన కట్టుకథ : హరీశ్‌రావు

మొదటి పేజి తరువాయి



మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు. గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తరు. ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించు. ఏడు పదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు. అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే..?

మొదటి పేజి తరువాయి



ఈ బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందని నేతలు చెబుతున్నారు.

ఏపీ బడ్జెట్

రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నెల 28న చట్ట సభలకు బడ్జెట్‌ను సమర్పించనున్నారు. పయ్యావుల కేశవ్ శాసనసభలో బడ్జెట్ ప్రవేశపడతారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే కావడంతో.. ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఉభయ సభల సమావేశం ప్రారంభం సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. ఈనెల 25న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉండనుంది.

వనరుల సమీకరణపై ఫోకస్..

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోలో చెప్పిన పథకాల అమలు కోసం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించనున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం వనరుల సమీకరణపై ఆర్థిక శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో రెండు మూడుసార్లు సమావేశమయ్యారు.

మంత్రులతో సమావేశాలు..

చంద్రబాబుతో సమావేశం తర్వాత.. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. అన్ని శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించారు. ఆయా శాఖల ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఆయా శాఖల కార్యదర్శులు ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు సమర్పించారు. ముఖ్యంగా జలవనరుల శాఖ, సాంఘీక సంక్షేమ శాఖ, విద్య, వైద్య శాఖలకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఎక్కువ నిధులు రాబట్టేలా..

ఇటు కేంద్ర ప్రాయోజిత పథకాలను ఎక్కువగా వినియోగించుకునేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. అటు కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు రాబట్టేలా ప్లాన్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ.. నిధులు సమీకరించుకోవాలి ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖ ద్వారా కేంద్రం నుంచి ఎక్కువ నిధులు పొందవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

మూడు కొత్త పథకాలకు..

సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను.. కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన ఇసుక విధానాన్ని అమలు చేసింది. దీంతో ఆదాయం తగ్గింది. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తోంది. ఇది కొంతమేర ఊరటనిస్తోంది. అయితే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక సాయం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరుతున్నారు.

రూ.3 లక్షల కోట్లతో..

గత ప్రభుత్వం భవిష్యత్తు ఆదాయాలను కూడా తాకట్టు పెట్టిందని.. ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని కూటమి నేతలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2.94 లక్షల కోట్లతో నవంబర్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు రూ.3 లక్షల కోట్లు దాటే అవకాశం ఉందని తెలుస్తోంది.

8...

టారిఫ్‌ల దెబ్బకు ఆ మాటే వినిపించట్లేదు.. బ్రిక్స్ దేశాలపై మరోసారి నోరుపారేసుకున్న ట్రంప్

న్యూఢిల్లీ : 'బ్రిక్స్' దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతకొంతకాలంగా గుర్రుగా ఉన్న విషయం తెలిసిందే. కూటమి దేశాల పట్ల వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా అమెరికన్ డాలర్ స్థానంలో వేరే కరెన్సీ తెచ్చేందుకు ప్రయత్నిస్తే 150 శాతం సుంకాన్ని విధిస్తామని పలుసార్లు తీవ్రంగా హెచ్చరించారు. తాజాగా బ్రిక్స్ దేశాలపై మరోసారి ఆయన నోరు పారేసుకున్నారు. సుంకాలు విధిస్తామనగానే బ్రిక్స్ చెల్లాచెదురైపోయిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'బ్రిక్స్ దేశాలు డాలర్‌ను నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అందుకు ప్రత్యామ్నాయంగా కొత్త కరెన్సీని సృష్టించాలనుకున్నాయి. డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని తీసుకొస్తే బ్రిక్స్‌పై 150 శాతం సుంకాలు విధిస్తానని నేను చెప్పగానే అందులోని దేశాలు పరస్పరం దూరం జరిగాయి. తర్వాత ఆ కూటమి మాటే వినిపించడం లేదు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

డాలర్‌తో ఆటలాడితే వాణిజ్య యుద్ధమే

డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీ తీసుకురావాలని బ్రిక్స్ దేశాలు ఆలోచిస్తున్నాయనే వార్తలపై ట్రంప్ గతంలో ఘాటుగా స్పందించారు. మోదీతో భేటీకి ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బ్రిక్స్ ఒక చెడ్డ ప్రతిపాదనను తెచ్చింది. దీనిని ఎవరూ అంగీకరించరు. డాలర్‌తో ఆటలాడితే 150 శాతం సుంకాలు విధిస్తానని నేను చేసిన హెచ్చరికతో ఇప్పుడు ఆ ప్రతిపాదన గురించి మాట్లాడేందుకు వారు (బ్రిక్స్ దేశాలు) భయపడుతున్నారు. ఒకవేళ ఈ ప్రతిపాదనను అమలు చేయాలని వారు అనుకుంటే మళ్లీ నా దగ్గరకు వచ్చి సుంకాలు వద్దని అడుక్కోవాల్సి వస్తుంది. ఈ మాట నేను చెప్పిన మరుక్షణమే బ్రిక్స్ అంతమైంది' అని ట్రంప్ పేర్కొన్నారు. అంతర్జాతీయ వాణిజ్యంలో కాని మరెక్కడైనా కాని అమెరికన్ డాలర్‌ను భర్తీ చేసే అవకాశం బ్రిక్స్‌కు లేదని, ఒకవేళ ఏ దేశమైనా ఆ ప్రయత్నం చేస్తే సుంకాలకు హలో చెప్పి అమెరికాకు గుడ్‌బై చెప్పాల్సి వస్తుందని స్పష్టంచేశారు. బ్రిక్స్ సభ్య దేశాలలో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా, ఈజి ప్ట, ఇథియోపియా, ఇరాన్, ఇండోనేషియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఉన్నాయి. ఈ గ్రూపునకు ఉమ్మడి కరెన్సీ ఏదీ లేనప్పటికీ ఉక్రెయిన్‌తో యుద్ధం అనంతరం అనేక పశ్చి మ దేశాల నుంచి రష్యా ఆంక్షలను ఎదుర్కోవడంతో ఈ అంశంపై చర్చలు జోరందుకున్నాయి.

## కేసీఆర్ అలా చేయకపోయి ఉంటే చంద్రబాబుతో పంచాయితీ ఉండకపోయేది

మొదటి పేజి తరువాయి



రాయలసీమ ఎత్తిపోతల ద్వారా తెలంగాణ జల దోపిడీకి అక్కడే అంకురార్పణ జరిగిందని ఆరోపించారు. "ఈ పాపం మీది కాదా కేసీఆర్" అని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చెప్పులు మోసింది, ఊడిగం చేసింది కేసీఆర్ కాదా అన్నారు. నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్ వేల కోట్ల రూపాయలు మింగారని ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలు పెట్టి ప్రాజెక్టు కడితే అది కూలిపోయిందని మండిపడ్డారు. లగచర్లలో గొడవ పెట్టాలని చూశారని, కలెక్టర్‌ను చంపాలని చూశారని సంచలన ఆరోపణలు చేశారు. మా పాలమూరు ప్రాంతానికి పరిశ్రమలు రావొద్దా? ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. గట్టిగా కొడతానని కేసీఆర్ ఇటీవల అంటున్నారని, కొట్టడానికి అదేమైనా ఫుల్లా? హాఫా? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కొట్టాల్సింది తనను కాదని, తప్పు చేస్తున్న ఆయన కొడుకు, అల్లుడిని కొట్టాలని వ్యాఖ్యానించారు. గట్టిగా కొడితే తమ పార్టీ కార్యకర్తలు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. కేసీఆర్‌కు ఎంపీ పదవి పాలమూరు ప్రజల బిక్షే అన్నారు.

ప్రాజెక్టుల రీ డిజైన్ పేరుతో దోపిడీకి పాల్పడ్డారు

ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో దోపిడీకి పాల్పడ్డారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన చోటే ఓట్లు అడగాలని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని, అందుకు తాము సిద్ధమని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న చోట కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందని, డబుల్ బెడ్రూంలు ఉన్న చోట బీఆర్ఎస్ అడగడానికి సిద్ధమా? అని సవాల్ చేశారు. పాలమూరు పేదరికాన్ని చూపించి కేసీఆర్ మార్కెటింగ్ చేసుకున్నారని ఆరోపించారు. తనపై కోపంతో కేసీఆర్ పాలమూరుపై కక్ష కట్టారని విమర్శించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్టులపై తాను దృష్టి సారించానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణా నీటిని తరలించుకుపోతుంటే కేసీఆర్ మౌనంగా ఉన్నారని విమర్శించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవలేదని, 2024 లోక్ సభ ఎన్నికల్లో ఎంపీ సీట్లు ఒక్కటి కూడా రాలేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదు, అదో పార్టీయా అని ఎద్దేవా చేశారు.

మీ బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే పంచాయితీ పెట్టాలని చూస్తున్నారు

మీ బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటే కొంతమంది పంచాయితీ పెట్టాలని చూస్తున్నారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. పాలమూరుకు ముఖ్యమంత్రి రూపంలో ఒక అవకాశం వచ్చిందని ఆయన అన్నారు. మన ఇంటి బిడ్డకు అవకాశమొస్తే కడుపులో కత్తులు పెట్టి చంపాలని చూస్తున్నారని విమర్శించారు. అలాంటి వారికి పాలమూరు యువత బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పనులు చేసే బాధ్యత తనదని, తనను కాపాడుకునే బాధ్యత మాత్రం పాలమూరు ప్రజలదే అన్నారు. మనకు మళ్లీ ఇలాంటి అవకాశం రాదని ఆయన అన్నారు. మనకు అవకాశం వచ్చినప్పుడే ప్రాజెక్టులు పూర్తి చేసుకుందామని అన్నారు. కొడంగల్‌లో ప్రాజెక్టులు తెచ్చి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించుకుందామని ఆయన అన్నారు.

భూసేకరణను అడ్డుకోవద్దని విజ్ఞప్తి

పాలమూరు ప్రజలు భూసేకరణను అడ్డుకోవద్దని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. భూములు కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇస్తామని అన్నారు. ఇక్కడ మీ బిడ్డ, మీ సోదరుడు ఉన్నాడని, కాబట్టి పరిహారం తప్పకుండా ఇస్తామన్నారు. నష్టపరిహారం ఇచ్చి, ఉద్దండపూర్ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు. పాలమూరు ప్రజల కష్టాలను తీర్చుకుంటే మీ బిడ్డ అధికారంలో ఉండి ఏం లాభమని వ్యాఖ్యానించారు.

## చంద్రబాబు ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను కేంద్రానికి వివరించారు

మొదటి పేజి తరువాయి

రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు పాల్గొన్నారని తెలిపారు. ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్రమంత్రితో సుదీర్ఘంగా చర్చించామని వెల్లడించారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునేందుకు యత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మిర్చి ఉత్పత్తి ఖర్చును లెక్కిస్తే ఎకరాకు రూ.11,600 వచ్చిందని వెల్లడించారు. రైతులకు రూ.11,600 కంటే ఎక్కువే అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడంలేదని, మిర్చి ఎగుమతులు పెంచడంపైనా నేడు శివరాజ్ సింగ్ తో చర్చించామని తెలిపారు. మిర్చి ఎగుమతిదారులతో ఏపీలో సదస్సు నిర్వహించాలని నిర్ణయించామని అన్నారు. సలహాలు, సూచనల మేరకు మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి సారిస్తున్నట్టు వివరించారు. మిర్చి రైతుల ఆదాయం పెంచేందుకు ఆలోచిస్తున్నామని, ఇప్పటికే మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తెచ్చారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. "కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు రైతుల కష్టం తెలుసు. నిన్న చంద్రబాబు వచ్చిన సమయంలో శివరాజ్ సింగ్ చౌహన్ ఢిల్లీలో లేరు. అయినప్పటికీ ఆయన చంద్రబాబుతో మాట్లాడారు. ఇవాళ ఢిల్లీ వచ్చిన వెంటనే శివరాజ్ సింగ్ అధికారులతో మాట్లాడారు. మార్కెట్ ధర, పెట్టుబడి ఖర్చుల తేడాను భరించాలని నేటి సమావేశంలో ఆయనను కోరాం. ఉత్పత్తి ఖర్చును రూ.11,600కి పైగా ఉండేలా నిర్ణయించాలని ఐకార్ ను కోరాం" అని రామ్మోహన్ నాయుడు వివరించారు.

## ఏటా మహిళలకు అలాంటి రెండు చీరలు ఇస్తాం

హైదరాబాద్ : మహిళా సమాఖ్య సభ్యులకు ఇక నుంచి ప్రతి ఏటా రెండు చీరలు ఇస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో పిట్టలను బెదిరించేందుకు పంట పొలాల చుట్టూ కట్టే నాణ్యతలేని చీరలు ఇచ్చారని, కానీ ఇప్పుడు సొంత ఆడపడుచు పండుగపూట ఇంటికి వస్తే ఎలాంటి మంచి చీరను పెడతామో అలాంటి నాణ్యతతో కూడిన చీరలను ఇస్తామని ఆయన తెలిపారు. నారాయణపేట జిల్లాలోని అప్పక్‌పల్లెలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలేదని విమర్శించారు. మహిళా సంఘాలు ఆర్థికంగా మరింతగా ఎదగాలని అన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేయాలని నిర్ణయించామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమాఖ్యలో 67 లక్షల మంది ఉన్నట్లు చెప్పారు. ఈ సభ్యులకు ఇక నుంచి రూ. 1,000 కోట్ల ఖర్చుతో ఏడాదికి రెండు చీరలు ఇస్తామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని శిల్పారామం వద్ద మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకోవడానికి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. దీనిని మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తొలుత ప్రతి జిల్లాలో ఒకచోట ప్రభుత్వ భూముల్లో మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కటైనా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో పాఠశాలల నిర్వహణ బాగుండేలా మహిళలు చొరవ తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో వసతులు సరిగ్గా లేకపోయినా, ఉపాధ్యాయులు లేకపోయినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. నిధులను ప్రభుత్వం ఇస్తుందని, నిర్వహణ మాత్రం మహిళలదే బాధ్యత అన్నారు. నిధులు ఇచ్చినా నిర్వహణ లేకపోతే ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

## భయపడను, తగ్గేది లేదు - చంద్రబాబు ఢిల్లీ మంత్రాంగంపై జగన్..!!

మొదటి పేజి తరువాయి

చంద్రబాబు ఢిల్లీకి వెళ్లింది అక్కడ సీఎం ప్రమాణ స్వీకారం కోసమైతే.. కలరింగ్ మరోలా ఇస్తున్నారని ధ్వజమెత్తారు. ఏం చేసినా తాను భయ పడేది లేదని.. వెనుకడుగు వేసేది లేదని తేల్చి చెప్పారు. జగన్ పై కేసుతో మాజీ సీఎం జగన్ సహా ఎనిమిది మంది వైసీపీ నేతల పైన కేసు నమోదు అయింది. మిర్చి రైతుల సమస్యల పైన జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. అక్కడ తనకు భద్రత ఇవ్వకపోవటం పై జగన్ నిలదీసారు. దీని పైన సీఎం చంద్రబాబు ఢిల్లీలో స్పందించారు. ఎన్నికల కోడ్ ఉండటంతో వెళ్లవద్దని పోలీసులు జగన్ కు సూచించారని చెప్పుకొచ్చారు. జగన్ నిబంధనలను ఉల్లంఘించి వెళ్తే.. అధికారులు సహకరించాలా అని ప్రశ్నించారు. జగన్ మిర్చి రైతుల అంశాలను ప్రస్తావన చేయటానికి అనేక మార్గాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఇక, ఈ కేసుల అంశం పైన జగన్ రియాక్ట్ అయ్యారు. తన వైఖరి స్పష్టం చేసారు. మిర్చి రైతుల కష్టాలు ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు వెళ్తే, మిరప రైతుల సమస్ యలపై కేంద్రంతో చర్చించేందుకు వెళ్తున్నట్లు ఎందుకీ కలరింగ్..ఎవరి కోసం ఈ కలరింగ్ అని జగన్ ప్రశ్నించారు. ఇదేనా రైతుల పట్ల మీ చిత్తశుద్ధి అంటూ నిలదీసారు. ప్రభుత్వం కష్టాల్లో ఉన్న అన్నదాతలను ఆదుకోవాల్సింది పోయి.. వారికి బాసటగా వెళ్లిన తమపై కేసులు బనాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ తీరును తన 'ఎక్స్' ఖాతా ద్వారా ఎండగ ట్టారు. తెగుళ్లతో మిర్చి దిగుబడులు ఎకరాకు 10 క్వింటాళ్లకు పడిపోయిన దుస్థితి నెలకొందని చెప్పారు. కొనేవారు లేక క్వింటాల్ రూ.10 వేలకు రైతులు తెగనమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వివరించారు. నిలబడి తీరుతా తాము స్పందించేంత వరకూ ప్రభుత్వంలో కదలిక లేదన్నారు. చంద్రబాబు ఢిల్లీ నూతన సీఎం ప్రమాణ స్వీకారానికి వెళ్తూ.. మిర్చి రైతుల కోసమే వెళ్తున్నట్లు యథావిధిగా కలరింగ్ ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్ ఎప్పుడూ, ఏ రా, ఎక్కడా మిర్చిని కొనుగో లు చేయలేదని తెలిసి కూడా లేఖ రాయడం ష్టంలోనూఏమిటని ప్రశ్నించారు. మిర్చి రైతులకు బాసటగా వెళ్లినందుకు తమపై కేసులు పెట్టారని, మరి ఫిబ్రవరి 15న మీరు పాల్గొన్న మ్యూజికల్ నైట్‌కు ఎన్నికల కోడ్ అడ్డం రాలేదా అని నిలదీసారు. తప్పుడు కేసులకు భయపడి ప్రజా పోరాటాలు ఆపే ది లేదని ప్రకటించారు. తాను రైతుల పక్షపాతినని..ప్రజల పక్షపాతినని చెప్పారు. ఎన్ని కేసులు బనాయించినా రైతుల కోసం, ప్రజల కోసం కచ్చితంగా నిలబడతానని జగన్ తేల్చి చెప్పారు.

## గ్రూప్-2 అభ్యర్థుల పరిస్థితిని పట్టించుకోరా?: షర్మిల



అమరావతి : గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థుల ఆందోళనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. గ్రూప్-2 అభ్యర్థులతో చంద్రబాబు ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబరు 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. "న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అంటున్నారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఝూర?ండ్ తరహాలో నోటిఫికేషన్ రద్దయి ఉద్యోగాలు పోయిన పరిస్థితులు ఇక్కడ కూడా ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారు. మరోవైపు అడ్వొకేట్ జనరల్ సైతం తప్పులు ఉన్నాయని కోర్టులో ఒప్పుకుంటే... హడావిడిగా ఈ నెల 23న పరీక్ష నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. ఏపీపీఎస్సీ మొండిగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏంటి? రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపై గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళనలు చేస్తుంటే వారి విజ్ఞప్తిని పట్టించుకోరా? రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశంపై మెయిన్స్ పరీక్ష నిర్వహణపై కూటమి ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలి. ఆందోళనలో ఉన్న గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని కాంగ్రెస్ పార్టీ తరపున సీఎం చంద్రబాబును డిమాండ్ చేస్తున్నాం" అంటూ షర్మిల ట్వీట్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులు ఆందోళన చేపడుతున్న వీడియోను కూడా పంచుకున్నారు.

# మాతృభాషతోనే మనుగడ



బాపట్ల జిల్లా(జనం రిపోర్టర్ ):మానవుల అస్తిత్వం, మనుగడ మాతృభాష పైనే ఆధారపడి ఉంటాయి. సంస్కృతి పరిరక్షణ మాతృభాషతోనే సాధ్యపడుతుంది.భావ వ్యక్తీకరణకు,భావ గ్రహణకు మాతృభాష కీలకమైనది. సాంస్కృతిక వారసత్వం మాతృభాషతోనే సిద్ధిస్తుంది.కనుక మాతృభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి. తెలుగు లిపికి,తెలుగు పద్యానికి మరియు తెలుగు తల్లికి బాపట్ల పుట్టినిల్లు. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదన ఇక్కడే పుట్టింది. భాష ప్రాతిపదికగా దేశంలో ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్.అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద గల తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ షేక్ షలిమా,ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసీ సాయిబాబు, గుడిపూడి సర్పంచ్ హనుమంజీ, ఆర్ ఐ ఎల్లమంద, సీతామహాలక్ష్మి, గౌరి, సాగర్ సిబ్బంది, ఎం ఎస్ రెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న తెలంగాణ గురుకుల పాఠశాల ప్రవేశపరీక్ష ప్రిన్సిపాల్ ఉషా కిరణ్..!!



వికారాబాద్ జిల్లా అతనిది:(జనం రిపోర్టర్ ):తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే 5వ తరగతి నుంచి 9వ తరగతి కి గల గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష ను సద్వినియోగం చేసుకోగలరని మోమిన్ పేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కలశాల ప్రిన్సిపాల్ ఉషా కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.అదే విధంగా ఈ నెల 23న నిర్వహించే కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ సెంటర్ విషయంలో కాస్త ఇబ్బంది కలిగే అవకాశం ఉంది.ఎందుకంటే ఏ ప్రాంతానికి కేటాయించిన గురుకుల పాఠశాలలు ఆ ప్రాంతంలో లేవుకాబట్టి తల్లిదండ్రులు ముందుగానే గమనించి పరీక్ష సెంటర్ ని తెలుసుకోగలరని అన్నారు.విద్యార్థులు పరీక్షకు వచ్చేటప్పుడు హాల్ టికెట్,ఎగ్జామ్ ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ పెన్,ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 9:00 గంటలకు ఎగ్జామ్ సెంటర్ కి చేరుకోగలరని అన్నారు.గమనిక: (మోమిన్ పెట్ గురుకుల పాఠశాల) వికారాబాద్ పరిధిలోని బూరుగుపల్లి నందు పాత కలెక్టరేట్ ఆఫీస్ లో ఉన్నది.

## శ్రీ హరదీప్ సుభాష్ గారు సత్యసాయి మంజూష గారి వివాహం సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):కాకినాడ వాస్తవ్యులు, హెూప్ ఫౌండేషన్ గౌరవ సభ్యులు శ్రీ వడ్డి వెంకటేశ్వర్లు మాష్టారు గారు శ్రీమతి వెంకట తులసి గారి దంపతుల కుమారుడు శ్రీ హరదీప్ సుభాష్ గారు సత్యసాయి మంజూష గారి వివాహం సందర్భంగా ఈ రోజు ఆ నూతన దంపతులకు శుభాకాంక్షలతో హెూప్ ఫౌండేషన్ తరపున అన్నదానం ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు హెూప్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, శ్రీను బ్రహ్మ రెడ్డి పాల్గొన్నారు.

## డ్రాయింగ్ టీచర్ ఎం కొండబాబు కు ఘనసన్మానం ఆ ఉపాధ్యాయుడు మనజిల్లాకే ఆదర్శం



రాజవొమ్మంగి,ఫిబ్రవరి 21 జనం రిపోర్టర్:అఅల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోదవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో శుక్రవారం చిత్రలేఖన ఉపాధ్యాయుడు మిరియాల కొండబాబు క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారు చిత్రకారులకు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీల్లో జాతీయ మెరిట్ అవార్డు పొందిన విషయం పాఠకులకు తెలిసిన విషయమే ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల మీటింగ్ హాల్లో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు డివి గోపాల కృష్ణ ఆధ్వర్యంలో పిఎంసి చైర్మన్ ఎం శ్రీనివాస్ అధ్యక్షతన అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఎస్ఎంసి చైర్మన్,సిబ్బంది తదితరులు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులైన మిరియాల కొండబాబు జాతీయ స్థాయి చిత్రలేఖనంలో మెరిట్ అవార్డు పొందడం గర్వించదగ్గ విషయమని,మన జిల్లాకే ఆయన ఆదర్శమని కొనియాడారు అలాగే కోనసీమ చిత్రకళా పరిషత్ అమలాపురం వారు పికాసో అవార్డు,వడ్డాది చోడవరం వారు ఉత్తమ గురూజీ అవార్డుతో సత్కరించిన విషయాలను గుర్తు చేశారు జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో పాఠశాల విద్యార్థులు అనేక బహుమతులు గెలుపొందడంలో ఉపాధ్యాయునిప్రతిభ,కృషి,సాధన,ఉందని తెలియజేశారు అనంతరం ప్రధానోపాధ్యాయులు,పీఎంసి చైర్మన్,పిఎంసి సభ్యులు,ఉపాధ్యాయులు కలిసి చిత్రలేఖన ఉపాధ్యాయుడిని పూలమాలలు వేసి దుస్సాలువతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు షేక్ ఎం మహబూబ్ ఆలీ,పాపాని బద్రి,ఉపాధ్యాయులు చప్పా సత్యన్నారాయణ మూర్తి,సి హెచ్ శివకృష్ణ,పోసి బాబు,సత్యంబాబు,రాట వెంకటరమణ,జి వెంకటరమణ,బి నాగేశ్వరరావు,విఘ్నే శ్వరరావు, రాజమ్మ, జయలక్ష్మి,గంగాభవాని,ఏసు కుమారి, నానాజీ,పాల్ బాబు,ఎం ప్రసాద్ రెడ్డి,ఎస్ అప్పారావు,రేష్మ,శాంతిప్రియా,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను గెలిపించాలి



రేపల్లె, ఫిబ్రవరి 21 జనం రిపోర్టర్:అరాష్ట్రరెవిన్యూ,రిజిస్ట్రేషన్స్ స్టాంపులు శాఖా మంత్రివర్యులు, మన ప్రియతమ నాయకులు అనగాని సత్యప్రసాద్లి గారి ఆదేశానుసారం , టీడీపీ సీనియర్ నేత ఎక్స అనగాని శివప్రసాద్ సారథ్యంలో, ఐటీడీపీ నిజాంపట్నం మండల అధ్యక్షులు పరిశ నాగ కిషోర్లి మరియు బూత్ ఇంచార్జ్ ఏనుముల నాగేశ్వరరావులి ల ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్లి కి మద్దతుగా నిజాంపట్నంలి మండలం దిండిలి గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాలలో పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యేమినేని గంగయ్య , కాసుల నాగేశ్వరరావు , ఏనుముల ఏడుకొండలు , మోర్ల ఏడుకొండలు , పరిశ శ్రీను,పరిశ సుబ్రహ్మణ్యం, మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి రాజవొమ్మంగి శివాలయం సర్వాంగ సుందరం



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21 జనం రిపోర్టర్:అఅల్లూరి జిల్లా రంపచోదవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శివాలయం కొండ పై కొలువై ఉన్న అతి పురాతన శివాలయం శ్రీ రాజరాజేశ్వరీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ఈ నెల 26వ తేదీన రాబోయే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మెట్ల మార్గం ప్రక్కనుండి కొండపైకి మోటార్ సైకిళ్ళు ఆటోలు తదితర వాహనాలు వెళ్ళటానికి వీలుగా నూతనంగా రహదారి విస్తరణ పనులు స్థానిక సర్పంచ్ రమణి అధ్యక్షతన ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు పర్యవేక్షణలో ముమ్మరంగా సాగుతున్నాయి ఆలయానికి పెయింటింగ్ పనులు శరభవరం వాస్తవ్యులు హైదరాబాద్ లో స్థిరపడిన వాడ్రేవు సుందరరావు సొంత ఖర్చులతో వారి తల్లితండ్రుల జ్ఞాపకార్థం తూపాటి వీర్రాజు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి ఆలయానికి సంబంధించి పలు చోట్ల దాతలు



సహాయ సహకారాలతో టైల్స్ పనులు చేపట్టడం జరుగుతుందని పెద్దిరాజు తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పెద్దిరాజు మాట్లాడుతూ శివాలయం కొండ పై వెలసిన శివాలయం అతి పురాతనమైనదని భక్తులు కోరిన కోర్కెలు తీరుతాయని ఇటువంటి శివాలయాన్ని ప్రతి ఒక్కరూ సందర్శించాలని తెలిపారు మహా శివరాత్రి విశిష్టతలో భాగంగా ఆలయ అర్చకులచే వేకువజామున నుండి స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తామని చెప్పారు భక్తులకు స్నాన ఘట్టాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,స్వామి వారి దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు అలాగే సాయంత్రం స్వామి వారికి అమ్మవారికి కళ్యాణం ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు సిద్ధమని పేర్కొన్నారు ఈకార్యక్రమాల్లో ముప్పన మోహన్,కేశవ్,నక్కా రాజు,వరద సత్తిబాబు,జెట్టి మధు శేఖర్,తదితరులు ఉన్నారు

## లబ్బర్తి,తాటికొండ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎపిఎం రెడ్డి బాబు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 21 జనం రిపోర్టర్:అఅల్లూరి జిల్లా రంపచోదవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని లబ్బర్తి,తాటికొండ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను శుక్రవారం ఎపిఎం రెడ్డి బాబు పరిశీలించి హాజరయ్యే సభ్యుల మచ్చుర్ సీట్ల రికార్డులను పరిశీలించి పనుల్లో ఎటువంటి అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే సిబ్బంది పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు అనంతరం ఉపాధి కూలీలతో సమావేశం నిర్వహించి ఉపాధి హామీ పథకం పనిదినాలు,తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎన్ ఆర్ జి ఎస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అద్భుతంగా ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఫిబ్రవరి 21 జనం రిపోర్టర్:తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అద్భుతంగా ప్రజా పాలన కొనసాగుతుందని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కరీంనగర్ ఇందిరా భవన్ లో ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీగా పోటీ చేసే తన ప్రత్యర్థులు రాజకీయంగా ఎదుర్కొనలేక కోట్లు ఖర్చు పెడుతూ సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఎండగట్టారు.ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ శ్రేణులంతా తన విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు .తనను అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిగా చూడవద్దని... కాంగ్రెస్ నరేందర్ రెడ్డి అనుకొని ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏడాదిలోనే 55వేల



ఉద్యోగాలను భర్తీ చేసిందని గుర్తు చేశారు. గత ఐదు రోజుల క్రితం 2008 డీఎస్సీ కి సంబంధించిన 1400 ఉద్యోగాలను ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా ప్రకటించిందని స్పష్టం చేశారు.

## మనో వికాసం చిత్రలేఖనంపై వర్క్ షాప్



వేటపాలెం, (జనం రిపోర్టర్ ):మండలంలోని పందిళ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో ప్రశాంత్రెడ్డి పంచవృత్తుల భావ ప్రకటన వేదిక ఆధ్వర్యంలో మనో వికాసం చిత్రలేఖనం వర్క్షాపు జరిగింది. ఈ వర్క్ షాపులో ఎంపీపీ స్కూల్ విద్యార్థులు 10 మంది బాల బాలికలు పాల్గొన్నారు. వీరిలో దేవి కీర్తన చిత్రలేఖనం లో ప్రథమ శ్రేణి పొందింది. జే.పూజిత్ ద్వితీయ, పి. నాగనిఖిల తృతీయ స్థానం సాధిం చారు. ఎస్.అలేఖ్య ప్రత్యేక బహుమతి గెలుచు కున్నారు. ఈ కార్యక్రమం ముగింపుగా పందిళ్లపల్లి కాంప్లెక్స్ చైర్మన్ ఎం. శేఖర్రావు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.

## పందిళ్ళపల్లి హైస్కూల్లో తెలుగు భాషా ఉత్సవం



వేటపాలెం(జనం రిపోర్టర్ ):రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు ప్రకారం పందిళ్ళపల్లి హైస్కూల్లో ఘనంగా తెలుగు భాషా ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొదటి రెండు రోజులు ఇంగ్లీషు, హిందీ భాషా ఉత్సవాలు నిర్వహించారు. వాటన్నిటికీ మించి అంతర్జాతీయ తెలుగు భాష దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా తెలుగు ఉపాధ్యాయురాలు కల్పన, సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు, వై. రత్నం సలహాలు, సహకారంతో బాల బాలికలకు వివిధ సాంస్కృతిక, సృజనాత్మక పోటీలను నిర్వహించడం జరిగింది. బాల బాలికలు తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను ప్రదర్శించి విద్యార్థుల ప్రతిభను వెలికి తీశారు. క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో బాల బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మూడు గంటలకు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం. శేఖర రావు అధ్యక్షతన, ఏడవ తరగతి విద్యార్థి పృథివి షణ్ముఖేశ్వరరావు ప్రార్థన గీతం తో సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ టీచర్స్ పిల్లలతో మమేకమై తెలుగు మాతృభాష, అఫీషియల్ లాంగ్వేజ్ అయిన హిందీ, కమ్యూనికేషన్ లాంగ్వేజ్ అయిన ఇంగ్లీషు, ఇలా మూడు భాషలకు సంబంధించి ఒక పండుగ వాతావరణం వలె, పిల్లలలో దాగి ఉన్న అంతర్గత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. చివరిగా 6, 7 వ తరగతి బాల బాలికలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు."తెలుగు భాష తియ్యదనం", అమ్మ పాడే జోల పాట" అతి మధురం గా పిల్లలు నృత్య రూపంలో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు పండుగ వాతావరణం గా, పాటలు, నృత్యాలు, వివిధ సృజనాత్మ కార్యక్రమాలు, పిల్లలలో భాష నైపుణ్యాలు పెంపొందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చెరుకూరి రాంబాబు, బండ్ల భారతి, ఓల్డ్ స్టూడెంట్స్ సొసైటీ అధ్యక్షులు ఊటుకూరి శ్రీమన్నారాయణ, సెక్రటరీ దశరథరామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు అభినందించారు. ఈ కార్యక్రమంలో శంఖం లలితా పరమేశ్వరి, ఉమ్మిటి వేణుగోపాలరావు, సి.హెచ్. భవానీ దేవి, వి. యల్. నరసింహం, నీలిమ, చైతన్య, నిర్మల పాల్గొన్నారు.

## నాటు సారా తయారు చేయడం అమ్మడం రవాణా చేయడం చట్టరీత్యా నేరం



రేపల్లె,(జనం రిపోర్టర్ ): నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరికీ నగరం ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గారి స్ట్ విజ్ఞప్తి. నాటుసారా అనేది అశాస్త్రీయ పద్ధతుల్లో తయారుచేసే ఒక రకమైన మద్యంగా చెప్పవచ్చు.బెల్లం,తుమ్మ చెక్క వంటి పదార్థాలను ఇతర హానికర రసాయనాలతో కలిపి దీనిని తయారు చేస్తారు.ఈ మద్యానికి శాస్త్రీయంగా నియంత్రణ లేకపోవడం వల్ల,ఇది ఆరోగ్యానికి తీవ్రమైన హాని కలిగించే అవకాశం ఉంది. నాటు సారా ను సేవించడం వలన కిడ్నీ,కాలేయ సంబంధిత సమస్యలు సంభవించి మృత్యువు కబళించవచ్చు. అందువల్ల నాటుసారాయి అమ్మెట,తయారు చేయుట,రవాణా చేయుట మరియు కలిగి ఉండుట చట్టరీత్య నేరము కనుక ఈ నేరము చేసిన వారికి 8 సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 5 లక్షల రూపాయల జరిమానా విధించబడుతుంది. నాటుసారా తాగువారి ఆరోగ్యం క్రమముగా క్షీణించి వారితో పాటు వారి కుటుంబాలు ఆర్థికంగా,సామాజికంగా మరియు మానసికంగా దెబ్బతింటాయి కనుక మనమందరం చేయి చేయి కలిపి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్మమైన సారాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుటకు మీ వంతు సహాయ సహకారాలు ఇవ్వాలని అర్థిస్తున్నాము. నాటుసారా తయారీదారుల అమ్మకాలు చేసే వారిలో మార్పుతో కూడిన సత్ప్రవర్తన తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమును హరితాంధ్ర గా మార్చడమే లక్షంగా"నవోదయ 2.0"కార్యక్రమాన్ని గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు గౌరవ రాష్ట్ర ఎక్సైజ్ మంత్రివర్యులు శ్రీ.కొల్లు రవీంద్ర గారు నిన్న 19.02.2025 న ఒంగోలు లో ఘనంగా ప్రారంభించారు. అదేవిధంగా నాటుసారా తయారీకి నల్ల బెల్లం అమ్మెట అనునది నేరము కనుక బెల్లం అమ్మకదరులు అప్రమత్తం గా ఉండవలెనని వారిపై కూడా నిఘా ఉంటుందనీ తెలియపరచడమైనది. ముఖ్యంగా నాటు సారాయి మరియు మాదకద్రవ్యాల వినియోగం అనునది మనుషుల జీవన నాణ్యతను తగ్గిస్తుంది కనుక ఎవ్వరును వాటి జోలికి వెళ్లకూడదని విన్నవించుకుంటున్నాను.నాటుసారా ,గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల గురించిన సమాచారం ఇచ్చినవారి వివరములు గోప్యంగా ఉంచబడతయని హామీ ఇస్తున్నాము. సమాచారం తెలుపవలసిన ఫోన్ నెంబర్లు: 9490455599 ,94409022477. టోల్ ఫ్రీ నెంబర్.14405

# మంచిమనసు చాటుకున్న 1993-94 పదవ తరగతి బ్యాచ్



శింగనమల నియోజకవర్గం / నార్పల ఫిబ్రవరి 21 (జనం న్యూస్): మండల కేంద్రంలోని సత్యసాయి అనాధ ఆశ్రమం లోని చిన్నారుల అవసరాల నిమిత్తం 1993-94 పదవ తరగతి బ్యాచ్ 21500 రూపాయల ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా అనాధాశ్రమం లో ఉన్న పిల్లలు ఆర్థిక సాయం అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక సాయం అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ అనాధాశ్రమం గురూజి అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, మీ అందరికీ దేవుళ్ళ ఆశీస్సులు మెండుగా ఉండాలని తమ ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో లలిత, గోరంట్ల లక్ష్మీదేవి, విజయలక్ష్మి, అనురాధ, రేణుక, అరుణ,, కవిత, పార్వతి, సావిత్రి, పట్నం సునీత, కుళ్లాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సిబ్బందికి రెండో విడత శిక్షణ కార్యక్రమం




రేపల్లె, (జనం రిపోర్టర్ ):శ్రీయుత రెవెన్యూ డివిజన్ అధికారి రేపల్లె వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సంబంధించి రేపల్లె మున్సిపల్ ఆఫీసు నందు పిఓస్, ఏపీవోస్ , సెక్టర్ ఆఫీసర్స్, మైక్రో అబ్జర్వర్స్ కి రెండో విడత ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగినది, ఇందులో భాగంగా శ్రీయుత రెవెన్యూ డివిజన్ అధికారి ఎన్ రామలక్ష్మి మరియు మాస్టర్ ట్రైనర్ గారు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీసీ కార్పొరేషన్ ఎం వెంకటేశ్వరరావు ఎమ్మెల్సీ ఎలక్షన్ తీసుకోవలసిన చర్యలను తెలియజేసి ఉన్నారు...

# పాట్నా రాష్ట్ర స్థాయి క్రీడల కు ఎంపికైన కొండకల్ వరుణ్ గౌడ్

## సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు కల్పన లక్ష్మణ్ గౌడ్



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్ ): శంకర్పల్లి: కొండకల్ గ్రామానికి చెందిన వరుణ్ గౌడ్ బాసర ట్రిపుల్ ఐటీ లో మొదటి సంవత్సరం చదువుతు 11వ రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ లో రంగారెడ్డి జిల్లాకు చెందిన వరుణ్ గౌడ్ సరూర్ నగర్ స్టేడియం లో జరిగిన డిస్కస్ త్రో మరియు షార్ట్ పుట్ రంగారెడ్డి జిల్లా స్థాయిలో %ణూా% సాయి రెడ్డి మరియు గోపి ఆధ్వర్యం లో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు. ఈ నెలలో 18 మరియు 19 న జరిగిన రాష్ట్రస్థాయి క్రీడలలో డిస్కస్ త్రో ,షార్టుపుట్ లో సిల్వర్ మెడల్ సాధించాడు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.ఈ స్టాన్లీజాన్స్ మరియు జనరల్ సెక్రటరీ కె. సారంగపాణి చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకొని జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. మార్చ్ 20 తారీఖున పాట్నా లో జరగ బోయే జాతీయ క్రీడలలో వరుణ్ గౌడ్ పాల్గొనడం జరుగుతుంది. జాతీయ స్థాయికి ఎంపిక కావడం వల్ల వరుణ్ గౌడ్ తల్లి తండ్రులు జి. లక్ష్మణ్ గౌడ్ కల్పన సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న ఏడుగురికి 20 లక్షలు సీఎంఆర్ఎఫ్ పంపిణీ



రేపల్లె, (జనం రిపోర్టర్ ):వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం "ముఖ్యమంత్రి సహాయ నిధి" సీఎంఆర్ఎఫ్ ఏడుగురు కి 20 లక్షల విలువ కలిగిన చెక్కులను బాధితులకు అందజేసిన రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ టిడిపి నాయకులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు



వేటపాలెం ఫిబ్రవరి 21 (జనం రీపోటర్ ) మండల పరిధి లో ని దేశాయిపేట పంచాయతీ లో జ్యోతి లాల్ పూలే బీసీ గురుకుల పాఠశాల నందు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య సి నారాయణస్వామి అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మాతృభాష యొక్క విశిష్టత, మాతృభాష పై అవగాహన అనేది ప్రతి ఒక్కరూ కూడా ప్రాథమిక విద్యలో ఒక భాగంగా నేర్చుకోవాలి అని చెప్పారు. అదేవిధంగా జీవిత అభివృద్ధికి ఏ ప్రాంతంలో అయితే జీవనము సాగించదలిచారో, ఆ ప్రాంత భాషను మాతృభాషగా భావిస్తూ నేర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి అని అన్నారు. అదేవిధంగా ప్రపంచంలో ఏ ప్రాంతంలో అయినా సరే ఉద్యోగానికి లేదా జీవనానికి వెళ్లినట్లు అయితే ఆ ప్రాంత భాషను, జీవన శైలిని తెలుసుకొని, అలవర్చుకొని ,ఎదగాల్సిందిగా విద్యార్థులకు తెలియజేశారు. ఆచార్య నారాయణస్వామి మాట్లాడుతూ భారతదేశంలో ప్రధానంగా సంస్కృతము, ద్రావిడ భాషలు ప్రధానం అయితే, మన యొక్క మాతృభాష తెలుగును తెలుసుకొని, లిపిని నేర్చుకుని, తదుపరి మాత్రమే ఇతర భాషలపై అభిరుచిని జిజ్ఞాసను పెంపొందింప చేసుకోవాలి. మచ్చుకు ప్రాచీన కాలంలో కృష్ణదేవరాయలు ,ప్రస్తుత కాలంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు అనేక భాషలపై పట్టును సాధించి ఉన్నతమైనటువంటి స్థితిలోకి ఎదిగి, వారి యొక్క జీవితంలో చివరగా తెలియజేసినది దేశీ భాషలందు తెలుగు లెస్స అనే విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎక్కడికి వెళ్లినా, ఎక్కడ జీవనం సాగిస్తున్న మనిషి యొక్క భాష ,ముఖకవిళికలు ,బట్టి ఏ ప్రాంత వాస్తవ్యులు, ఏ దేశ వారు అనేది అవగాహన అయ్యేవిధంగా ఉంటే దాని ప్రకారమే గౌరవము ఏర్పడుతుంది. ఈ సందర్భంగా పాఠశాల యందు పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్నటువంటి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్ను, పెన్సిళ్లు ,బ్యాగులు అందజేయడం జరిగింది . తెలుగు భాష పండితులు నారాయణస్వామిని ,ఆంగ్ల ఉపాధ్యాయులు రాజశేఖర్ ని సంఘ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్, ఉపాధ్యక్షులు బుర్రా



సాంబశివరావు ,సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, గుడుమూటి శేఖర్ బాబు, శ్రీహరి, నాగాంజనేయులు ,పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు రాజశేఖర్ , రాంబాబు , శ్రీనివాసరావు , సేవక్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అరుణమ్మ ప్రతిపాదనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి




వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):సిఎం రేవంత్ రెడ్డి నారాయణపేట పర్యటన సందర్భంగా పాలమూరు ఎంపీ డికె.అరుణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభివృద్ధిపై పలు వినతులు చేశారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సంబంధించి రిప్రెసెంటేషన్ ఇచ్చిన ఎంపీ డికె అరుణ మొత్తం 20 ప్రతిపాదనలతో కూడిన లేఖను సిఎం కు అందజేసిన ఎంపీ డికె అరుణ సాధ్యమైనంత త్వరగా నిధులు మంజూరు చేసి పనులు పూర్తయ్యేలా చూడాలని సిఎం నీ కోరిన ఎంపీఆ 20 ప్రతిపాదనలు జీవో.69 కి సంబంధించిన భూనిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి.నారాయణపేట పట్టణానికి మంజూరైన మెడికల్ కళాశాలకు సంబంధించిన సిబ్బందిని ఇంతవరకు పది శాతం కూడా నియమించబడలేదు కావున వెంటనే పూర్తిస్థాయిలో నియమించాలి.నారాయణపేట పట్టణానికి మహిళా డిగ్రీ కళాశాల, పిజి కళాశాల, ఐటిఐ కళాశాల మరియు పాలిటెక్నిక్ కళాశాలలు మంజూరు చేయగలరు. మఖ్తల్ నియోజకవర్గ కేంద్రానికి పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయగలరు.మరికల్ మండల కేంద్రానికి (నారాయణపేట జిల్లా) జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని ,మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి మంజూరు కాబడినటువంటి నవోదయ పాఠశాలను గండీడు మండల కేంద్రంలో నిర్మించుటకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు నా దృష్టికి వచ్చింది. గండీడు మండలం పరిగి అసెంబ్లీ నియోజకవర్గం మరియు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది, కావున నూతనంగా మంజూరు కాబడిన నవోదయ పాఠశాలను మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోనే నిర్మించాలి.జిల్లాలో మంజూరు కాబడిన గురుకుల పాఠశాలలకు సొంత భవనములు ఇంతవరకు లేనందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. కావున వెంటనే సొంత భవనాలు మంజూరు చేసి పూర్తిస్థాయిలో సత్వరమే నిర్మాణం చేపట్టగలరు. కోటకొండ గ్రామం (నారాయణపేట జిల్లా) ను నూతన మండలంగా ఏర్పాటు చేయగలరు. గార్లపహాడ్ గ్రామం (మహబాబ్ నగర్ జిల్లా) ను నూతన మండలంగా ఏర్పాటు చేయగలరు.నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని భూనీడు గ్రామంలో నూతన పోలీస్ స్టేషన్ మంజూరు చేయగలరు.నారాయణపేట పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైనందున దీనివల్ల దోమలతోమలేరియా డెంగ్యూ లాంటి వ్యాధుల బారిన పడుతున్నారు కావున వెంటనే చర్యలు చేపట్టాలి. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తీవ్ర నీటి కొరత ఏర్పడుతున్నందున యుద్ధ ప్రాతిపదికన పాతబడిన బోర్లను రిపేర్ చేయడం కానీ లేదా కొత్త బోర్లను మంజూరు చేయగలరు.చేనేత కార్మికులకుత్రిఫ్ట్ ఫండ్ కింద ప్రతి జియో ట్యాగ్ కి సబ్సిడీ రూపాయలు 2000/- గతంలో ఇచ్చేవారు. ప్రస్తుతం 1600/- రూపాయలకు తగ్గించి ఇవ్వడం జరుగుతుంది. దీనిని వీలైతే పెంచడం లేదంటే పాత పద్ధతినే కొనసాగించడం చేయాలి మరియు చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు ఇచ్చే ఏర్పాటు చేయాలి.నారాయణపేట జిల్లాకు చేనేత పార్కు ఇండస్ట్రియల్ పార్కు గత ప్రభుత్వం హయాంలో మంజూరు చేసినప్పటికీ ఇంతవరకు అతిగతి లేదు, కావున ప్రస్తుత ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి నారాయణపేట జిల్లా కేంద్రానికి గతంలో మంజూరు కాబడినటువంటి ప్రభుత్వ అతిథి గృహాన్ని కొడంగల్ నియోజకవర్గానికి తరలించడం జరిగింది. కావున తక్షణమే నారాయణపేట జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ అతిథి గృహం వెంటనే మంజూరు చేయగలరు.నూతన జిల్లా ఏర్పడి 6 సంవత్సరములు పూర్తయినా గాని ఇంతవరకు కలెక్టరేట్ భవనం పూర్తిస్థాయిలో నిర్మాణం కాలేదు. ఎస్పీ భవనం నిర్మాణం మొదలే కాలేదు కావున ఇట్టి విషయమై సత్వర చర్య తీసుకోగలరు. కొల్లూరు గేట్ నుండి కొల్లూరు గ్రామం వరకు (ఉట్కూర్ మండలం) బిటి రోడ్డు మంజూరు చేయగలరు. సమస్తాపూర్ గేట్ (ఉట్కూర్ మండలం) నుంచి కర్ణాటక బోర్డర్ (ఇడ్లూర్ -కర్ణాటక) వరకు బిటి రోడ్డుమంజూరు చేయగలరు.పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు ఉద్యోగులు తమ పదవీ విరమణ ఆర్థిక ప్రయోజనలు రాకతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు సంబంధిత ట్రెజరీ నుండి టోకెన్ నెంబర్ జారీ చేయబడినప్పటికీ ఈ-కుబేర్ లో వెయిటింగ్ ఫర్ గవర్నమెంట్ అప్రూవల్ చూయిస్తున్నందున వెంటనే చర్య తీసుకొనిచెల్లించవలసిందిగా విజ్ఞప్తి. ప్రసాద్ స్కీం లో చేర్చడానికి ఈ క్రింద తెలిపిన దేవాలయాలు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని సీఎం పర్యటనలో ఎంపీ తన మార్కును చూపించారు.

# వరిపైరు వాటిని ఆశించే తెగుళ్ల నివారణపై రైతులకు ఏవో అవగాహన



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):వరి పైరును ఆశించే చెవులు వాటి నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను అమరచింత మండలం వ్యవసాయ అధికారి అరవిందు శుక్రవారం మండలంలోని నందిమల్ల గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయనఉదయం నందిమల్ల గ్రామంలో చంద్రశేఖర్ రెడ్డి వరి పొలంలో కాండం కుళ్ళు తెగులు, జింక్,నత్రజని పోషక లోపం ఉన్నట్లు నిర్ధారించారు.దీని వలన వరి మొక్కలు ఎదగక గిడసభారి, చివరి ఆకులు



ఎండుకపోయి,ఆకుల మీద నల్లటి శిలీంధ్రాలు వుండి, కాండం కింది భాగంలో వేర్లు కుళ్ళి చనిపోవడం రైతులకు ఆయన తెలిపారు. వీటి నివారణ కోసం 13.0.45ఏ3 గ్రాములుం జింక్ , ఈ డి టి ఏ12%ఏ2 గ్రాములుంఎస్ ఏ ఏ ఎఫ్ఏ3.5 గ్రాములు లేదా ప్రోపికోనోజోల్ ఏ1 ఒక గ్రాము ఒక లీటరు నీటికి కలిపి స్ప్రే చేయాలని రైతులకు సూచించారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని రద్దు చేయడం సరికాదు



రేపల్లె , (జనం రిపోర్టర్ ):ఈ రోజు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు మోపిదేవి శివ నాగరాజు ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం లోని సంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కాలేజీ లోని పరీక్ష కేంద్రని రద్దు చేయటాని వ్యతిరేకించిన ఉమ్మడి గుంటూరు జిల్లా పల్లవసేన సంక్షేమ సంఘం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిజాంపట్నం తహసీల్దార్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. శివ నాగరాజు మాట్లాడుతూ నిజాంపట్నం మండలంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు సుమారు 265 మంది ఉన్నప్పటికీ అధికారులు స్వార్థపూరితంగా మా యొక్క ప్రాంతం నుంచి ఈ యొక్క పరీక్ష కేంద్రాన్ని తొలగించడం అనైతిక చర్యక భావిస్తున్నామని దీనివలన విద్యార్థిని విద్యార్థులు దూర ప్రాంతాలు వెళ్లి పరీక్ష రాయడం వలన సమయ భావన తీవ్ర ఇబ్బంది కలగటం పిల్లల మానసిక ధైర్యం దెబ్బతినడం అంతేకాకుండా ఆర్థిక భారం పడటం జరిగిందని అభిప్రాయ పడటం జరిగింది కావున ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పెద్దలు ఈ విషయాన్ని గమనించి మా యొక్క ప్రాంతంలోనే ఈ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర పల్లవసేన ప్రచార కార్యదర్శి కొక్కిలిగడ్డ నాగబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు, మోపిదేవి శ్రీనివాస్ రావు జిల్లా ప్రచార కార్యదర్శి మోపిదేవి ఓంకార్, బొమ్మిడి రాయుడు, బొమ్మిడి గోపి ,షేక్ ఆరిపు , రేవు రాముడు మరియు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ లొంగుబాటు




వరంగల్ ((జనం రిపోర్టర్ ):నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ గొత్తికొయ ఏరియా కమిటీ సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయణ రెడ్డి ఆలియాస్ కొసా ప్రోటెక్షన్ గ్రూప్ కమాండర్ వంజెం కేషా ఆలియాస్ జిన్ని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయింది.ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం కేషా తండ్రి హిడ్మా కూడా (ప్రస్తుతం ఇతను జైలులోవున్నాడు) మావోయిస్టు పార్టీలో పనిచేసేవాడు. దీనితో కేషా కూడా బాల్యంలో చైతన్య నాట్య మండలి పనిచేయడంతో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు కావడంతో 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరిన కేషా రెండు సంవత్సరాలు పాటు పున్నెం జోగ అధ్వర్యంలో చైతన్య నాట్యమండలిలో పనిచేసింది. ఇదే సంవత్సరం కేషాను పార్టీ నాయకత్వం అబుజ్‌మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కడారీ సత్యనారయణ రెడ్డికి ప్రోటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. 2021 సంవత్సరంలో కేంద్ర మవోయిస్టు నాయకత్వం కేషాను ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించడం జరిగింది. 2022 డిసెంబర్ వరకు ప్రోటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పనిచేసి కేషా మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు రమేష్‌ను (ప్రస్తుతం మహరాష్ట్ర జైలులో వున్నాడు) వివాహం చేసుకోని ఉత్తర బస్తర్ డివిజన్లో కొద్ది కాలం పనిచేసింది. అనంతరం 2024 ఎప్రిల్ మాసంలో తిరిగి కంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయన రెడ్డి ఆలియాస్ కొసా ప్రోటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ బాధ్యతలు చేపట్టింది.

## పాల్పడిన నేరాల వివరాలు:

పార్టీలో పనిచేసిన సమయంలో కొహిలబేడా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు పార్టీ సభ్యులతో కల్సి పోలీసులపై కాల్పులు జరపడంతో ఒక పోలీస్ అధికారి మరణించగా మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయబడిన సంఘటనతో పాటు, అబుజ్‌మడ్‌లో ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో ఒక పోలీస్ అధికారి మరణించాడు. ఈ రెండు సంఘటనల్లో వనజం కేషే నిందితురాలు.

## లొంగుబాటుకు గల కారణాలు:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు ఆకర్షితులుకావడంతో పాటు, ప్రధానంగా తాను సురక్షితంగా లొంగుబాటు అయ్యేందుకు పూర్తి సహయ సహకారాలు అందిస్తామని వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన వాగ్దనంతో పాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, ఆరోగ్యం కుడా సహకరించక పోవడంతో కేషా లొంగిపోయిందని, పోలీసుల ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై 4 లక్షల రూపాయల ప్రభుత్వ రివార్డు వున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యం కావాలి



పెదకాకాని((జనం రిపోర్టర్ ):దొంగల ముఠాతో జగన్ మళ్లీ బయలుదేరుతున్నాడుఆయన మాయమాటలు నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరుఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యం కావాలిడబుల్ ఇంజన్ సర్కార్ వల్లే రాష్ట్రానికి ప్రయోజనాలుతెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావుగుంటూరు జిల్లా, పొన్నూరు నియోజకవర్గం - పెద్ద కాకానీ (ఉప్పలపాడు)ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్ని కల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి విజయమే లక్ష్యంగా పాటుపడాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం పెద్ద కాకానీ మండలం ఉప్పలపాడులో మండల నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికల్లో ఉపాధ్యాయుల ఆశీస్సులతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడు ఉమ్మడి కృష్ణా-గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించేలా శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ నేతృత్వంలో సమష్టిగా పాటుపడాలన్నారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని, మిర్చి ఎగుమతులు పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మిర్చి రైతుల సమస్యలపై శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు జోక్యంతోనే 25శాతం ఉన్న సీలింగ్ ను ఎత్తివేసేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందని, 75శాతం మేరక కొనుగోలుకు అంగీకరించిందన్నారు. నాడు జగన్ చేసిన పాపాలు రాష్ట్రానికి శాపాలుగా మారాయని, పోలవరంలో జగన్ చేసిన తప్పిదాలను చంద్రబాబు నాయుడు సరిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్. రామకృష్ణ, వెలివేటి మురళీకృష్ణ, మన్నవ సుబ్బారావు, సుశీల రావు, మల్నేని రుక్మిణి, దుద్దుకూరి బూసిబాబు, మైలా సుబ్బారావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం జెడ్పిహెచ్ఎస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసే వాటర్ ట్యాంక్ నిర్మాణం వేరే చోటుకి మార్చాలి మునిసిపల్ కమిషనర్ కు సిపిఐ వినతి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):కేంద్ర ప్రభుత్వం మునిసిపాలిటీ కేంద్రాల్లో తాగునీటి ఎద్దడి నివారించేందుకు అమృత్ 2.0 కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా అమరచింతకు రెండు ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రతిపాదించారు. అందులో ఒకటి అమరచింత పట్టణంలోని దశమి కట్ట వద్ద నిర్మిస్తుండగా మరొకటి జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్ లో నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రవి బాబు కు అందించారు. ఈ సందర్భంగా వారు కమిషనర్ తో మాట్లాడుతూ జెడ్ పి హెచ్ ఎస్ ప్రాంగణంలో కాకుండా ట్యాంక్ నిర్మాణాన్ని ఇతర స్థలానికి మార్చాలని కోరారు. భవిష్యత్తులో విద్యార్థుల అవసరాల దృష్ట్యా స్థలాన్ని విద్యార్థుల కోసం సాంస్కృతిక, సాంకేతిక తరగతుల నిర్మాణానికి, గ్రంథాలయ అభివృద్ధికి, ఆట స్థలానికి ఇబ్బందిగా మారుతుందని వివిధ రకాల అవసరాలకు వాడుకునేందుకు ఈ ట్యాంక్ నిర్మాణం ఆటంకంగా మారుతుందని, ఆ స్థలాన్ని విద్యార్థుల అవసరాలకు తప్ప ఇతర నిర్మాణాలు చేపట్టకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం ,పట్టణ కార్యదర్శి ఏ. భాస్కర్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎండి కుతుబ్, రవీందర్, శ్యాంసుందర్, రామచందర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు .

## ఆలపాటి రాజాను గెలిపించాలి



రేపల్లె, (జనం రిపోర్టర్ ): ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజాంపట్నం గ్రామంలో గ్రాడ్యుయేట్స్ ఉమ్మడి కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఓటు వేయవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ సర్పంచ్ కట్ట పోలేరమ్మ ఖాదర్ బాబు నరసింహమూర్తి ఇమ్రాన్ ఖాన్ కన్నా నాగరాజు కొత్వల్ జానీ రాజేష్ మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## పోలేపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : కొడంగల్ (జనం రిపోర్టర్ ):కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరకు విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి మొక్కను అందించి స్వాగతం పలికిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యఅనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సహచర ఎమ్మెల్యేలు రాంమోహన్ రెడ్డి, యాదయ్య, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కలిసి రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

# మానవ జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణ అంతర్భాగం కావాలి.




పెదకాకాని(జనం రిపోర్టర్ ):సామాజిక, ఆర్థిక, పర్యావరణ అభివృద్ధికి ప్రభుత్వ విధానాలు దోహదపడాలి.రీసైక్లింగ్ పై విస్తృత పరిశోధన జరగాలి.ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి కృష్ణయ్య.మానవ కార్యకలాపాల యొక్క ఆర్థిక, సామాజిక మరియు పర్యావరణ అంశాలను కలిపి ఆచరణీయమైన పథకాలను నిర్వచించడమే స్థిరమైన అభివృద్ధి లక్ష్యం అని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య అన్నారు.ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, పర్యావరణ అభివృద్ధికి అవలంబించాల్సిన సుస్థిర విధానాలు అంశంపై రెండు రోజుల యుజిసి జాతీయ సదస్సు శుక్రవారం వర్సిటీ డైక్ మెన్ ఆడిటోరియంలో ప్రారంభమైంది. ప్రారంభ సదస్సుకు వర్సిటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి కృష్ణయ్య మాట్లాడుతూ మానవ జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణ అంతర్భాగం కావాలని అన్నారు. కాలుష్య నివారణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. వస్తువులను పునర్ వినియోగించుకోవడం అనేది భారత జీవన విధానం గా ఉండేదని, తిరిగి దానిని మళ్లీ కొనసాగించాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉందన్నారు. విశ్వవిద్యాలయాల్లో రీసైక్లింగ్ అంశంపై విస్తృత స్థాయిలో పరిశోధనలు చేపట్టాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే పర్యావరణ పాలసీలు దేశ ఆర్థిక సమాజాభివృద్ధికి దోహద పడాలన్నారు. ఆహార సంక్షోభం సమయంలో హరిత విప్లవం ద్వారా ఆహార ఉత్పత్తుల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి అన్నారు. అయితే అధిక దిగుబడులను సాధించేందుకు రసాయన ఎరువులను వినియోగించుట ద్వారానే అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి అన్నారు. ప్రధానంగా రసాయనాలు వాడకం వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన దీర్ఘకాలిక వ్యాధులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. ప్రతి రంగంలో అభివృద్ధి సాధించినప్పటికీ, సుస్థిరత తోనే సమ సమాజ స్థాపన జరుగుతుందని సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వర్సిటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సామాజ అభివృద్ధికి అనుసరించాల్సిన సుస్థిర సామాజిక అభివృద్ధి వ్యూహాలను వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా సుస్థిర అభివృద్ధికి కావలసిన పలు నూతన పథకాలను ప్రవేశపెట్టారని సూచించారు.పురుగుమందుల వాడకాన్ని తగ్గించడం మరియు సేంద్రీయ వ్యవసాయానికి అంకితం చేయవలసిన ప్రాంతంలో మరింత పెరుగుదలను అందించడం జరగాలన్నారు. ఉద్గారాలను మరియు ఆరోగ్యం మరియు పర్యావరణంపై ప్రభావాలను తగ్గించడానికి ఇంటెన్సివ్ వ్యవసాయ వ్యవస్థపై జోక్యం చేసుకోవడం అవసరం అని సూచించారు.ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పర్యావరణ విభాగం డీన్ డాక్టర్ కే రాజేంద్రన్ కీలక ఉపన్యాసం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఎదుర్కొంటున్న కాలుష్య నివారణకు అనుసరిస్తున్న పద్ధతులలో




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ప్రయోజనకరంగా ఉన్నాయి అన్నారు. పరిశ్రమలలో వ్యర్థాలను తొలగించేందుకు అనుగుణంగా సాంకేతికతను వినియోగించాలని సూచించారు.వర్సిటీ రెక్టర్ ఆచార్య రత్న శిలామణి మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే పర్యావరణ కాలుష్యం రోజురోజుకు పెరుగుతుంది అన్నారు. వర్సిటీ రిజిస్టర్ ఆచార్య జి సింహాచలం మాట్లాడుతూభవిష్యత్ తరాల అవసరాలను తీర్చే అవకాశాన్ని రాజీ పడకుండా ప్రస్తుత తరం అవసరాలను తీర్చే ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిలో కొనసాగడం జరగాలన్నారు.జాతీయ సదస్సు డైరెక్టర్ ఆచార్య పి బ్రహ్మాజీరావు సదస్సు ప్రాముఖ్యతను వివరించారు. అందులో భాగంగా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర మరియు రెండు తెలుగు రాష్ట్రాల నుండి 40 మంది పర్యావరణ నిపుణులు, అధ్యాపకులు, పరిశోధకులు హాజరై తమ పరిశోధన పత్రాలు సమర్పించారన్నారు. సదస్సులో చేపట్టిన తీర్మానాలను యూజీసీ మరియు ప్రభుత్వాలకు పంపిస్తామన్నారు.సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్యకే వీరయ్య, పర్యావరణ విభాగం విభాగపతి ఆచార్య ఏవీవి ఎస్ స్వామి తదితరులు మాట్లాడారు.కార్యక్రమంలో పర్యావరణ విభాగ అధ్యాపకులు డాక్టర్ వి సుభాషిని, డాక్టర్ కె. శశిధర్, భారతి దాసన్ యూనివర్సిటీ అధ్యాపకులు ప్రొఫెసర్ వెంకటాచలం, మహారాష్ట్ర పెర్గో సన్ కళాశాల అధ్యాపకులు తన్వి యోగేష్ భరద్వాజ్, అమీర్ ముల్లా, ఆశిష్, మానవనురుల అభివృద్ధి విభాగ అధ్యాపకులు ఆచార్య తులసీదాస్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఎండిఎస్ పద్ధతిలో 25 రకాల ఘనజీవామృతం







గుడిబండ (జనం రిపోర్టర్ ):మండల పరిధిలో చిగతుర్పి గ్రామం లో పిఎండిఎస్ పద్ధతిలో నవధాన్యాల సాగుతో అంబిక అనే రైతులు 2 ఎకరాల పొలం లో ఘనజీవామృతం తో పాటు విత్తనాలు మరియు 25 రకాల జీవ వైవిధ్య పంటలు వేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పద్ధతులు నవధాన్యాలు సాగు చేయడం వల్ల ఆరోగ్యవంతమైన పంటను ఉత్పత్తి చేయడంతో పాటు నేల సారవంతం చేయవచ్చని డివిజన్ అధికారి రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి హనుమంతయప్ప,ఐ సి ఆర్ పి లలిత, రైతులు పాల్గొన్నా రు

## యర్రబోరు గ్రామస్తుల దాహం కేకలు







వేలేరుపాడు (జనం రిపోర్టర్ ):వేలేరుపాడు మండల పరిధిలో గల తాట్కూరుగొమ్ము గ్రామ పంచాయతీ యర్రబోరు గ్రామంలో తీవ్ర మంచినీటి ఎద్దడి గత నాలుగు రోజులుగా నెలకొని ఉంది, ఈ గ్రామంలో సుమారు వంద కుటుంబాలు ఈ మంచినీటి పథకం మోర్టర్ నీటి మీదే ఆధారపడుతుంటాయి , ఈ గ్రామంలో ప్రతి ఒక్కరు రైతు కూలిలే కావడం, పొద్దున్నే నీటి సమస్య ఉండటం వారికి పెద్ద తలనొప్పిగా మారింది, అలాగే ఈ మోర్టర్ తరచూ ఏదో ఒక సమస్యతో ఆగిపోతూ ఉంటుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ యొక్క మోర్టర్ లోతు మరొక యాభై అడుగులు కేసింగ్ దించితే ఇటువంటి సమస్య భవిష్యత్ లో ఉండదని గ్రామస్తులు అనుకుంటున్నారు,విచిత్రమేమి టంటే ఇది మండల కేంద్రంలోనే ఉండటం, ప్రధాన కార్యాలయాల పక్కనే ఉండటం గమనార్హం , మండల కేంద్రం లోనే ఇలా ఉంటే మిగతా గ్రామాలలో పరిస్థితి ఏంటో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## రాజభవన్ నుండి వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ వడ్ల నందు కి పిలుపు..!!

### కుటుంబ సమేతంగా గవర్నర్ తో విందుకు హాజరైన “వడ్ల నందు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ):కేంద్రప్రభుత్వ పథకాలను క్రిందిస్థాయి వరకు అమలు చేయడంలో మరియు కరోనా లాంటి సమయంలో ప్రతీ గ్రామానికి శనిటేషన్ అందించి ఎన్నో సామజిక సేవకార్యక్రమాలు చేస్తున్న “వడ్ల నందు” ను గవర్నర్ అభినందించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలు,వడ్ల నందు ఫౌండేషన్ ద్వారా ప్రజలకు తన సొంత నిధులతో సేవలు అందిస్తునందుకు అభినందించారు. రాష్ట్రములో వికారాబాద్ జిల్లా మొదటి స్థానం లో నిలిచిన దాంట్లో వడ్ల నందు కృషి అదేవిధంగా కరోనా సమయంలో ప్రజలకు సేవ చేయడం,పేద ప్రజల వైద్యం కోసం సహాయం చేయడం ,పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించడం,చనిపోయిన వారి కుటుంబాలకు అండగా అంత్యక్రియలకు,క్రీడలకు దేవాలయకు,మహాత్ముల విగ్రహాలకు సహాయం చేయడం అభినందనీయం అని వడ్ల నందుఅన్నారు.




## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికే మా మద్దతు గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ వెల్లడి




కరీంనగర్(జనం రిపోర్టర్ ):ఆదిలాబాద్ - మెదక్ - నిజామాబాద్- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గౌ,, శ్రీ,, వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి ప్రభుత్వ జూనియర్ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం (గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్) రాష్ట్ర కమిటీ సమావేశంలో తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయం ప్రకారం సంపూర్ణ మద్దతుప్రకటించింది.శుక్రవారం ధర్మపురి పట్టణంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతు లేఖను అందించారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం గెస్ట్ లెక్షరర్ల సమస్యలను పట్టించుకోలేదని ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో గత 11 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో ఇలాంటి ఉద్యోగ భద్రత లేకుండా గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తుకూడా బిఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం గెస్ట్ లెక్షరర్ల సమస్యకు పరిష్కారం చూపుతుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ....ప్రభుత్వం తరపున తప్పకుండా న్యాయం చేస్తానని, జూనియర్ కాలేజ్ గెస్ట్ లెక్చరర్లకు కాంగ్రేస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలను పెంచేలా, ప్రతీ సంవత్సరం ఆటో రెన్యూవల్ అయ్యేలా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్ళి ఇతర మంత్రుల సహకారంతో గెస్ట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు..జూనియర్ కాలేజ్ గెస్ట్ లెక్చరర్లకు భరోసాగా ఉండటమే గాక 11 సంవత్సరాల శ్రమదోపిడి నుండి విముక్తుల్ని చేసే భాద్యత తనపై ఉందని నరేందర్ రెడ్డి రాష్ట్ర కమిటీ నాయకులకు స్పష్టం చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు దామేర ప్రభాకర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ -మెదక్ - నిజామాబాద్- కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో పని చేస్తున్న గెస్ట్ జూనియర్ లెక్చరర్లంతా ఆదిలాబాద్ -మెదక్ - నిజామాబాద్- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికలో మీ విధిగా మొదటి ప్రాధాన్యత (1) ఓటును వేసి మీకు తెలిసిన పట్టభద్రులతో ఓట్లు వేయించేలా కృషి చేసి, మన నరేందర్ రెడ్డి కి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వెల్లడించారు..రాష్ట్ర అధ్యక్షుడు దామెర ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్ ఈ కార్యక్రమంలో బండి కృష్ణ రామకృష్ణ గౌడ్ శ్రీవిద్య నవమణి,వీణ,రాధిక తదితరులు పాల్గొన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శనివారం - 22- ఫిబ్రవరి-2025

# విజయ క్లినికల్ ల్యాబ్ ప్రారంభోత్సవం



పెదకాకాని(జనం రిపోర్టర్ ):ఆర్.ఎం.పి అసోసియేషన్ పెదకాకాని మండలం సీనియర్ సభ్యులు డాక్టర్ శివాజీ గారు డాక్టర్ వసంత గారు ఆధ్వర్యంలో విజయ క్లినికల్ లాబరేటరీ వెనిగండ్ల పొలిమేర సెంటర్ లో ప్రారంభించారు మావద్ద రక్తము మూల మూత్ర పరీక్షలు చేయబడును మరియు అన్ని రకాల రక్త పక్షులు చేపడం ఇంటి వద్దకే వచ్చి బ్లడ్ శాంపిల్స్ స్వీకరించబడును హెల్త్ ప్యాకేజీలు చేయబడును కంప్యూటర్ రెజడ్ రిపోర్ట్స్ ఇవ్వబడును . పథకానికి గ్రామ ప్రజలు చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాల వారుఈ ఒక అవకాశాన్ని వినియోగించుకొ వాళ్లని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో డాక్టర్ మున్నంగి సుబ్రహ్మణ్యం డాక్టర్ గోపి డాక్టర్ అబీబుల్లా మరియు పలువురు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్‌లిబాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మరియు మహిళా కళాశాల నందు మేనేజ్మెంట్ మరియు ఉపాధ్యాయులతో సమావేశమై ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరిన బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్

# విద్య వేత్తకు - వ్యాపార వేత్తకు పోటీ
# ఓటమి భయం తో సోషల్ మీడియాలో ప్రచారం
## నోట్ల కట్టలతో వస్తున్నావారికి ఓట్లతో బుద్ధి చెప్పండి
## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్



కరీంనగర్,(జనం రిపోర్టర్ ):రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావేత్తకు పారిశ్రామికవేత్త కు పోటీ నడుస్తుందని నోట్ల కట్టలతో వస్తున్న పారిశ్రామికవేత్తకు పట్టభద్రులంతా ఓట్లతో బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.. శుక్రవారం ధర్మపురి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు, పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా తన విద్యా సంస్థల్లో నాణ్యమైన క్రమశిక్షణతో కూడిన విద్యనాంధిస్తూ అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు..కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న తనకు తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని.. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ



చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చానని పేర్కొన్నారు.. తన ప్రత్యర్థులు ఓటమి భయంతో సోషల్ మీడియా ద్వారా కోట్లు వెచ్చించి తనపై విష ప్రచారం చేస్తున్నారని..అన్నారు.. తాను ఎమ్మెల్సీగా గెలిచి విద్యాసంస్థలు యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తానని తన ప్రతిపక్షాలు తనపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో ఒక్క విద్య సంస్థ ను కూడా నెలకొల్పేది లేదని వెల్లడించారు.. నాలుగు జిల్లాల పరిధిలో %చీూఖ×%, యూత్ కాంగ్రెస్, సోషల్ మీడియా చాలా చురుకుగా పనిచేస్తుందని ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలు, వివిధ సంఘాలు స్వచ్ఛందంగామద్దతు ఇస్తున్నట్లు వెల్లడించారు.

# చికెన్ అండ్ కోడిగుడ్లు వినియోగంపై అవగాహన వేదిక



పెదకాకాని (జనం) రిపోర్టర్పెదకాకాని గ్రామం సెంటర్లో ఏర్పాటు చేసినటువంటి అవగాహన కార్యక్రమంలో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కోళ్ల ఫారాలను బట్టలు వస్తున్న వదంతులు వలన ప్రజలు చికెన్ మరియు కోడిగుడ్లు తినటకు భయపడుచున్నారు ఈ సందర్భంగా ప్రజలందరికీ చికెన్ మరియు కోడిగుడ్ల వినియోగించడంపై అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నాము ప్రస్తుత పరిస్థితులలో కోడి మాంసం కోడిగుడ్లు బాగా ఉడికించి తినటం వలన ప్రజల ఆరోగ్యానికి ఎటువంటి హాని ఉండదు పైగా వీటి వలన మంచి ప్రోటీన్ లభిస్తుందని ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వైద్య నిపుణులు శాస్త్రీయంగా తెలియజేస్తున్నారు ఇదే విషయం కరోనా టైం లో కూడా నిరూపితమైనది కనుక ఈ అవగాహన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరికి ఉపయోగపడుతుందని విచ్చేసిన ప్రతి ఒక్కరు చికెన్తో చేసిన రుచికర వంటకాలు ఆరగించగలరని ఆహ్వానం పలుకుతున్న ం



### పెదకాకానిలో చికెన్ - కోడిగుడ్లు వినియోగంపై అవగాహన సదస్సు:-

హేచరీస్ మరియు పెదకాకానిలోని బ్రాయిలర్ చికెన్ (ఫ్రెష్" షాపు వారి ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్లో చికెన్ - కోడిగుడ్లు వినియోగంపై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఎటువంటి అపోహలు లేకుండా బిర్యానీ రైస్, చికెన్ కర్రీ భోజనాలు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో పెదకాకానిలో ఉన్నటువంటి ప్రజలు పాల్గొని వండిన ఆహారాన్ని తనివి తీర తిని ఆరగించారు

# : కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రులకు న్యాయం
# నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేస్తున్న బిజెపి పార్టీ
# బిజెపికి అభ్యర్థికి ఓటు వేస్తే బూడిదలో పోసిన పన్నీరే

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉంది




కరీంనగర్(జనం రిపోర్టర్ ):ఊట్కూరి నరేందర్ రెడ్డి విజయం సాధించే వరకు యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ ఎన్నికల చొప్పదండి నియోజకవర్గ ఇన్చార్జ్ అలవాల కార్తీక్ అన్నారు.గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రులకు న్యాయం జరుగుతుంది ల్,పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయి.నిరుద్యోగులను పట్టభద్రులను మోసం చేస్తున్న బిజెపి పార్టీకి ఓటు వేస్తే బూడిదలో పోసిన మీరే అవుతుంది.గత 15 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పట్టపద్లను ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలందరికీ తెలుసు.నిరుపేద కుటుంబం నుంచి వచ్చి కష్టాలను ఎదుర్కొని, విద్యాసంస్థలను స్థాపించి వేలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించిన వ్యక్తి వూట్కూరు నరేందర్ రెడ్డి.నిరుద్యోగుల సమస్యలపై ఆయన కు సంపూర్ణ అవగాహన ఉంది.పట్టభద్రుడు ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి.నరేందర్ రెడ్డి గెలుపు కోసం యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి.ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలుసుకొని నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్,, గోల్కొండ రాజు, ఆముదాల రోహిత్ రెడ్డి, అనుపురం పరశురాం, నేరెల్ల సతీష్ రెడ్డి, నల్లల అఖిల్, రోండ్ల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కూటమి
# అభ్యర్థి గెలుపే మా ధ్యేయం :అమరవరపు, అశోక్




వేలేరుపాడు :(జనం రిపోర్టర్ ):వేలేరుపాడు మండలంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల, రాజశేఖర్ గెలుపుని కాంక్షిస్తూ వేలేరుపాడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమరవరపు, అశోక్ ఆధ్వర్యంలో వేలేరుపాడు ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజీ, రేపాకగొమ్ము సచివాలయం, వేలేరుపాడు ప్రధాన కూడలిలో ఉంటున్న వారి వద్దకు వెళ్లి ప్రతి ఒక్కరు రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు, గత ప్రభుత్వ హయాంలో గౌరవ ప్రధమైన వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులను మధ్యం దుకాణాల వద్ద డ్యూటీ లో ఉంచడం, వారికి తగిన మర్యాద ఇవ్వకుండా వారిని కించపరిచారని, చంద్రబాబు ప్రభుత్వం 2014 లో నిరుద్యోగ భృతి ఇస్తే, 2019 లో వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం దానిని రద్దు చేసిందని గుర్తు చేశారు, ఇది మంచి ప్రభుత్వం అని, చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రభుత్వం డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అని కొనియాడారు.ఉభయగోదావరి




జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారిని ఒకటో నెంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు గారి ఆదేశాల మేరకు మండలం లో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు శాఖమూరి సంజీవులు,బేతి శ్రీను, ఎ న్ కే సలీం, కోటిపల్లి,ముత్యాలరావు, బీజేపీ ప్రధాన కార్యదర్శి సారే బాబ్జీ తెలుగుదేశం నాయకులు పొనుగుపాటి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధురాలు జయమ్మ గారికి నిత్యవసర వస్తువులు పంపిణీ



పొదిలి (జనం రిపోర్టర్ ):మీరు చూస్తున్న ఈమె పేరు జయమ్మ వీ రు ప్రకాశం జిల్లా పొదిలి మండలం మల్లవరం గ్రామంలో అద్దె ఇంట్లో నివసిస్తున్నారు కూతుర్లు పెళ్లి చేసుకుని వెళ్లిపోయారు కొడుకులు ఎవరూ లేరు సోడా బండి నడుపుకొని కాలం వెలదీస్తూ ఉన్నారు వయసు పైబడ్డంతోటి చెప్పుకోలేని అనేక అనారోగ్య పరిస్థితుల మధ్య జీవిస్తూ తినడానికి తిండి కూడా సరిగా లేక ఇటీవల నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వారు నిరుపేదలకు సరుకుల పంపిణీ ఇస్తున్న విషయం కొందరి ద్వారా తెలుసుకొని ఫౌండర్ ని కలిసి తన స్థితి చెప్పుకోవడం జరిగింది వెంటనే నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి ఫౌండర్ నరసింహారావు మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు కలిసి వృద్ధురాలైన జయమ్మ గారి స్థితిని ప్రతినెల సరుకులు ఇస్తున్న హెూప్స్ ఫౌండేషన్ వారికి తెలియజేయడం జరిగింది హెూప్స్ ఫౌండేషన్ వారు ప్రతి నెల లాగానే ఈ నెల కూడా ఇల్లు గడవడానికి కావలసిన సరుకులను నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వారి ద్వారా జయమ్మ గారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు , ఆంజనేయులు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పరిషత్ హైస్కూల్ సందర్శించిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గంగాధర్ రావు



వేటపాలెం ఫిబ్రవరి 21 (జనం రిపోటర్ ) జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లి కి చీరాల డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గంగాధర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా టీచర్స్ యొక్క విద్యాభ్యాసం, డైరీ లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రొగ్రెస్ గురించి ప్రత్యక్షంగా మాట మంతి కలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలు ఎలా వ్రాశారో, జవాబు పత్రాలను పరిశీలించి, బాగా వ్రాసినందుకు ప్రశంసించడమే కాకుండా, పరీక్షలకు ఉన్న సమయం తక్కువగా ఉన్నందున, ప్రణాళికా ప్రకారం అభ్యసించాలి అన్ని తెలిపారు. ఆరోగ్యానికి సంబంధించి ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలియజేసి, మంచి మార్కులు సాధించడానికి తగిన సూచనలు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో స్కూలు ప్రాంగణంలో నిర్మించినటువంటి "క్రీడా వికాస కేంద్రం" ప్రారంభానికి సంబంధించి ప్రధానోపాధ్యాయుల ద్వారా వివరాలు తెలుసుకొని, ఎవరు, ఎప్పుడు ఉపయోగించాలి, బయటివారు ఉపయోగించడం అనే అంశానికి సంబంధించి ప్రధానోపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు.

# మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవముల ఆహ్వానం




పెదకాకాని(జనం రిపోర్టర్ ):శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు మాట్లాడుతూ పెదకాకాని మహాశివరాత్రి మహోత్సవం ది 23. 2 .25 ఆదివారం నుండి ది 1.03.25. శనివారం వరకు శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానము స్వామివారి సేవలో స్వస్తిశ్రీ చాంద్రమా నేనా శ్రీ కోద్రి నామ సంవత్సర మాఘ ఏకాదశి ఆదివారం 23. 2. 25. మొదలుకొని పాల్గొన్న మాస శు విదియ శనివారం01.03.25 వరకు జరుగును ఈ కళ్యాణ బ్రహ్మోత్సవములు శైవాగమ ప్రకారముగా పాంచాహ్నిక దిక్షతో శాస్త్రుత్తముగా జరుగును ఈ సందర్భంగా విగ్నేశ్వర పూజ పుణ్య హవాచనము పంచ గవ్య ప్రాసన దీక్ష దారుణ అంకురోహణ అగ్ని ప్రతిష్టాపన అఖండ దీపారాధన ధ్వజరోహణ నిత్యబలిహరణ మరియు ప్రతినిత్యము స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు ఈ భ్రమరాంబ అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు నిత్యము విశేషముగా చతుర్వేద పారాయణ జరుగును మహాశివరాత్రి పర్వదినం రోజున అలంకారము శ్రీ స్వర్ణ కవచలంకృత భ్రమరాంబ సుప్రభాత సేవ హారతులు నిత్యపాసన గ్రామబలిహరణ మహాన్యాస ఆలయ బలిహరణ వారికి ఏకాదశ విశేష ద్రవ్యములతో లింగోద్భవ కాలమున స్వామివారికి విశేషముగా అభిషేకము జరుపబడును గజవాహనంపై గ్రామోత్సవం ఎదుర్కో లోతోత్సవము జరుగును శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగును ఆలయపుర నిర్మాణదాతలు కొల్లిపర్వంశస్తులచే శ్రీ స్వామివారి అమ్మవార్లకు నూతన పట్టు వస్త్రములు ముత్యాల తలంబ్రాలు సమర్పించబడును మరియు సాంస్కృత కార్యక్రమంలో నిర్వహించబడును అన్నపూర్ణ దేవి రాజరాజేశ్వరి దేవి ఇలా అమ్మవారిని అనేక విధములుగా భక్తులు చూసి వారి దీవెనలు పొందిన నిత్యము అత్యంత వైభవంగా జరుగును

# గుంటూరు
# జి జి హెచ్ లో జీబీఎస్ టెర్రర్




గుంటూరు (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీబీఎస్ %ఖీజ% మరణాలు పెరుగుతుండడంతో భయాందోళనలను పెంచుతోంది. ఈ వ్యాధి సోకి ఇప్పటికే ఇద్దరు మరణించారని వైద్య అధికారులు జిజిహెచ్ సూపర్నెంట్ ఎస్ఎస్వీ రమణ సూపర్నెంట్ మరియు అధికారులు వెల్లడించారు. మరణాలు, కేసులు పెరగడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై వివరణ కోరగా గుంటూరు జి జి హెచ్ సూపర్నెంట్ ఎస్ఎస్వి రమణ మాట్లాడుతూ ప్రజలు అభయాందోళనలు చెందొద్దని ఇది కేవలం వైరస్ కాదని వాళ్ళ బాడీ లో ఉన్నటువంటి సమస్యల వల్ల తినే ఆహారం తాగే నీరు వల్ల వాళ్లకి షుగర్ ఉన్న డిపి ఉన్న ఇది ఒక రకంగా వాళ్ళల్లో వ్యాప్తి చెంది జ్వరం రూపంలో కండరాలు పట్టేయడం ఈ విధంగా మనిషిని చికెన్ గున్యా వ్యాధి లక్షణాలతో మొదలయ్యి మనిషికి వారి సమస్యలు వలన కిడ్నీ సమస్యలు గానీ ఇతర ఏ సమస్యలు ఉన్న వారికి ఇది తొందరగా సోకే అవకాశం ఉందని దీని గురించి ఎవరు అపోహలు పెంచుకోవద్దని దీనికి తగ్గ మన జిజిహెచ్ లో అన్ని రకాలుగా వైద్యం అందిస్తున్నామని ప్రభుత్వం వారు కూడా దీనికి అన్ని విధాల సహకరిస్తున్నారని ఏ వ్యక్తికి కష్టం వచ్చినా ప్రభుత్వం వెంటనే స్పందిస్తుందని వారిని పూర్తిగా రికవరీ అయ్యేవరకు మన జనరల్ హాస్పిటల్ లో అన్ని విధాలుగా వారికి ఎంత ఖర్చయినా ప్రభుత్వం బరాయిస్తుందని దీని గురించి భయం ఆందోళన చెందొద్దని ఎంత ఖర్చయినా వైద్యాధికారులంగం సిద్ధంగా ఉన్నామని వారి పూర్తి రికవరీ అయ్యే వరకు 24 గంటలు అబ్జర్వేషన్ లో ఉంచుతున్నామని తెలియపరిచారు గుంటూరు జిల్లాలో మొదటి గా ఏడుజీబీఎస్ కేసు నమోదైంది. వారిలో ఇద్దరు వారికున్న బాడీ ఇన్ఫెక్షన్స్ వల్ల ఇద్దరు చనిపోవడం జరిగిందని చెప్పారు వారి వయసుకు కావటం వారికి గతంలో కిడ్నీల వ్యాధి ఇతర ఇతర సమస్యలు ఉండటం వలన వారి ఆవేదన పడి చనిపోవడం జరిగిందని సూపర్నెంట్ తెలపడం జరిగింది చనిపోయిన వారు ఇద్దరు మహిళలు మహిళకు జీబీఎస్ వ్యాధి సోకింది. ఆమెకు జీజీహెచ్ లో చికిత్స అందిస్తున్నారు. వారు వ్యాధి తీవ్రత ఎక్కువ అవ్వటం వలన చనిపోవడం జరిగిందని వివరించడం జరిగింది జీబీఎస్ (గుయిలెన్-బారే సిండ్రోమ్) కేసు లు నమోదు అవుతున్నాయి ప్రస్తుతం మరల జిజిహెచ్ లో 7 కేసులు ఉన్నాయి ప్రజలు ఎవరు కూడా ఆందోళన ఉండవలసిన అవసరం లేదు పూర్తి ఆరోగ్యంగా కోలుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

# స్పోర్ట్స్ న్యూస్

# షమీ... శుబ్... ఆరంభం

## చాంపియన్స్ ట్రోఫీ తొలి పోరులో భారత్ ఘన విజయం

## ఆరు వికెట్లతో బంగ్లాదేశ్ చిత్తు

## గిల్ అజేయ సెంచరీ

## 5 వికెట్లతో మెరిసిన షమీ

## ఆదివారం పాకిస్తాన్‌తో పోరు

**229 పరుగుల స్వల్ప విజయలక్ష్యం...భారత్‌లాంటి బలమైన జట్టు ఆడుతూపాడుతూ దీనిని ఛేదిస్తుందని ఎవరైనా భావిస్తారు... కానీ పిచ్ ఒక్కసారిగా నెమ్మదించింది... పరుగులు రావడం కష్టంగా మారిపోయింది. ఈ స్థితిలో శుబ్‌మన్ గిల్ పట్టుదలగా నిలబడ్డాడు... కీలక భాగస్వామ్యాలతో జట్టును గెలుపుతీరం చేర్చడంతో పాటు వరుసగా రెండో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అంతకుముందు భారత్ పదునైన బౌలింగ్‌కు ఒకదశలో 35/5 వద్ద కుప్పకూలే స్థితిలో నిలిచిన బంగ్లాదేశ్... తౌహీద్, జాకీర్ ఆటతో 200 పరుగులు దాటగలిగింది. మరో ఐసీసీ మ్యాచ్‌లో ఐదు వికెట్ల ప్రదర్శనతో షమీ తన పునరాగమాన్ని ఘనంగా ప్రదర్శించాడు. శుభారంభం తర్వాత ఆదివారం అసలు పోరులో పాకిస్తాన్‌తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.**

దుబాయ్: చాంపియన్స్ ట్రోఫీలో భారత్ గెలుపు బోణీ చేసింది. గ్రూప్ 'ఏ'లో భాగంగా గురువారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ 49.4 ఓవర్లలో 228 పరుగులకు ఆలౌటైంది. తౌహీద్ హృదయ్ (118 బంతుల్లో 100బీ 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) కెరీర్‌లో తొలి సెంచరీ సాధించగా... జాకీర్ అలీ (114 బంతుల్లో 68బీ 4 ఫోర్లు) రాణించాడు. వీరిద్దరు ఆరో వికెట్‌కు 34.2 ఓవర్లలో 154 పరుగులు జోడించారు. మొహమ్మద్ షమీ (5/53) ఐదు వికెట్లతో చెలరేగగా... హర్షిత్ రాణా 3, అక్షర్ 2 వికెట్లు తీశారు. అనంతరం భారత్ 46.3 ఓవర్లలో 4 వికెట్లకు 231 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' శుబ్‌మన్ గిల్ (129 బంతుల్లో 101 నాటౌట్‌బీ 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ శతకం నమోదు చేయగా... కెప్టెన్ రోహిత్ శర్మ (36 బంతుల్లో 41బీ 7 ఫోర్లు), కేఎల్ రాహుల్ (47 బంతుల్లో 41 నాటౌట్‌బీ 1 ఫోర్, 2 సిక్స్‌లు) రాణించారు.

భారీ భాగస్వామ్యం...

తొలి 5 వికెట్లకు 35 పరుగులు... చివరి 5 వికెట్లకు 39 పరుగులు... మధ్యలో తౌహీద్, జాకీర్ భారీ భాగస్వామ్యం! బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ సాగిన తీరిది. షమీ, రాణా దెబ్బకు టపటపా 3 వికెట్లు కోల్పోయిన బంగ్లాను అక్షర్ తన తొలి ఓవర్లోనే దెబ్బ కొట్టాడు. వరుస బంతుల్లో తన్‌జీద్ (25 బంతుల్లో 25బీ 4 ఫోర్లు), ముష్ఫికర్ (0)ను అవుట్ చేసిన అతను త్రుటిలో హ్యాట్రిక్ కోల్పోయాడు. 35/5 నుంచి తౌహీద్, జాకీర్ జట్టును ఆదుకున్నారు. భారత ఆటగాళ్ల పేలవ ఫీల్డింగ్ కూడా వారికి కలిసొచ్చింది. సుదీర్ఘ ప్రయత్నం తర్వాత ఎట్టకేలకు 206 బంతుల ఈ భాగస్వామ్యాన్ని షమీ విడగొట్టాడు. ఆ తర్వాత 49వ ఓవర్ తొలి బంతికి సింగిల్‌తో తౌహీద్ 114 బంతుల్లో కెరీర్‌లో తొలి సెంచరీని పూర్తి చేసుకున్నాడు.

రాణించిన రాహుల్...

స్వల్ప లక్ష్యమే అయినా భారత్ ఛేదన సులువుగా సాగలేదు. ముస్తఫిజుర్ ఓవర్లో 3 ఫోర్లు సహా కొన్ని చక్కటి షాట్లు ఆడిన రోహిత్ పదో ఓవర్లో వెనుదిరగ్గా, గిల్ తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత పిచ్ ఒక్కసారిగా మందగించడంతో పరుగుల రాక గగనమైంది. గిల్, విరాట్ కోహ్లి (38 బంతుల్లో 22బీ 1 ఫోర్) కలిసి 12.5 ఓవర్లలో 43 పరుగులే జోడించగలిగారు. అనంతరం 11 పరుగుల వ్యవధిలో శ్రేయస్ అయ్యర్ (15), అక్షర్ పటేల్ (8) అవుటయ్యారు. అయితే గిల్‌కు రాహుల్ అండగా నిలిచాడు. బంగ్లా బౌలర్లు మధ్యలో కొద్ది సేపు ఆధిపత్యం ప్రదర్శించినట్లు కనిపించినా... నిలదొక్కుకున్న తర్వాత వీరిద్దరు స్వేచ్ఛగా ఆడారు. గిల్, రాహుల్ 16.2 ఓవర్లలో అభేద్యంగా 87 పరుగులు జోడించి మ్యాచ్‌ను ముగించారు. ఈ క్రమంలో 46వ ఓవర్లో సింగిల్‌తో 125 బంతుల్లో గిల్ వన్డేల్లో ఎనిమిదో సెంచరీని పూర్తి చేసుకున్నాడు.

స్కోరు వివరాలు

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: తన్‌జీద్ (సి) రాహుల్ (బి) అక్షర్ 25బీ సౌమ్య సర్కార్ (సి) రాహుల్ (బి) షమీ 0బీ నజ్ముల్ (సి) కోహ్లి (బి) రాణా 0బీ మిరాజ్ (సి) గిల్ (బి) షమీ 5బీ తౌహీద్ (సి) షమీ (బి) రాణా 100బీ ముష్ఫికర్ (సి) రాహుల్ (బి) అక్షర్ 0బీ జాకీర్ (సి) కోహ్లి (బి) షమీ 68బీ రిషాద్ (సి) పాండ్యా (బి) రాణా 18బీ తన్‌జీమ్ (బి) షమీ 0బీ తస్కీన్ (సి) అయ్యర్ (బి) షమీ 3బీ ముస్తఫిజుర్ (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు 9బీ మొత్తం (49.4 ఓవర్లలో ఆలౌట్) 228. వికెట్ల పతనం: 1%-1, 2-2, 3-26, 4-35, 5-35, 6-189, 7-214, 8-215, 9-228, 10-%228. బౌలింగ్: షమీ 10%-0-53-%5, హర్షిత్ రాణా 7.4%-0-31-%3, అక్షర్ 9%-1-43-%2, పాండ్యా 4%-0-20-%0, జడేజా 9%-0-37-%0, కుల్దీప్ 10%-0-43-0.

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (సి) రిషాద్ (బి) తస్కీన్ 41బీ గిల్ (నాటౌట్) 101బీ కోహ్లి (సి) సర్కార్ (బి) రిషాద్ 22బీ అయ్యర్ (సి) నజ్ముల్ (బి) ముస్తఫిజుర్ 15బీ అక్షర్ (సి అండ్ బి) రిషాద్ 8బీ రాహుల్ (నాటౌట్) 41బీ ఎక్స్‌ట్రాలు 3బీ మొత్తం (46.3 ఓవర్లలో 4 వికెట్లకు) 231. వికెట్ల పతనం: 1%-69, 2-112, 3-133, 4-%144. బౌలింగ్: తస్కీన్ 9%-0-36-%1, ముస్తఫిజుర్ 9%-0-62-%1, తన్‌జీమ్ 8.3%-0-58-%0, మిరాజ్ 10%-0-37-%0, రిషాద్ 10%-0-38-2.

అక్షర్ 'హ్యాట్రిక్' మిస్

మ్యాచ్‌లో బంగ్లాను తక్కువ స్కోరుకే పరిమితం చేయగలిగినా భారత్ ఫీల్డింగ్ స్థాయికి తగినట్లుగా లేకపోయింది. అక్షర్ తొలి ఓవర్లో వరుసగా రెండు వికెట్ల తర్వాత జాకీర్ (0 వద్ద) ఇచ్చిన అతి సునాయాస క్యాచ్‌ను స్లిప్‌లో రోహిత్ వదిలేశాడు. దాంతో అక్షర్ 'హ్యాట్రిక్' అవకాశం చేజారింది. రోహిత్ ఆ క్యాచ్ పట్టి ఉంటే స్కోరు 35/6తో ఇక కోలుకునే అవకాశం లేకపోయేది. ఆ తర్వాత జాకీర్ 24 వద్ద ఉన్నప్పుడు జడేజా బౌలింగ్‌లో స్టంప్ చేసే అవకాశాన్ని రాహుల్ చేజార్చాడు. చివరకు బ్యాటర్ 68 పరుగులు సాధించగలిగాడు. తౌహీద్ స్కోరు 23 వద్ద కుల్దీప్ బౌలింగ్‌లో మిడాఫ్‌లో పాండ్యా సునాయాస క్యాచ్ వదిలేయగా చివరకు అతను సెంచరీ పూర్తి చేసుకోగలిగాడు. ఇన్నింగ్స్ ఆరంభంలో 12 వద్ద తన్‌జీద్‌ను రనౌట్ చేసే అవకాశం వచ్చినా...అయ్యర్ త్రో స్టంప్స్‌కు చాలా దూరంగా వెళ్లింది. భారత్ ఇన్నింగ్స్‌లో రాహుల్ 9 వద్ద ఉన్నప్పుడు జాకీర్ సులువైన క్యాచ్ వదిలేసి మేలు చేశాడు. 200 వన్డేల్లో షమీ 200 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. బంతుల పరంగా చూస్తే అందరికంటే వేగంగా (5126 బంతుల్లో) ఈ ఘనత సాధించిన బౌలర్‌గా అతను రికార్డు సాధించాడు. ఇందు కోసం మిచెల్ స్టార్క్‌కు (ఆస్ట్రేలియా) 5240 బంతులు పట్టాయి. తక్కువ ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించిన భారత బౌలర్‌గానూ షమీ గుర్తింపు పొందాడు. గతంలో అజిత్ అగార్కర్ 133 ఇన్నింగ్స్‌లో ఈ మైలురాయి అందుకోగా... షమీ 103 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. 60 ఐసీసీ టోర్నీల్లో అత్యధిక (60) వికెట్లు తీసిన భారత బౌలర్‌గా షమీ నిలిచాడు. జహీర్ ఖాన్ (32 ఇన్నింగ్స్‌లలో 59) రికార్డును షమీ (19 ఇన్నింగ్స్‌లలో 60) సవరించాడు. 11000 వన్డేల్లో రోహిత్ 11 వేల పరుగులు పూర్తి చేసుకొని ఈ ఘనత సాధించిన 10వ ఆటగాడిగా నిలిచాడు. 156 వన్డేల్లో కోహ్లి క్యాచ్‌ల సంఖ్య. భారత్ తరఫున అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఫీల్డర్‌గా అజహరుద్దీన్ (156) రికార్డును సమం చేయగా... జయవర్ధనే (218), పాంటింగ్ 160) వీరికంటే ముందున్నారు.





# చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ..!



ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఖాతాలో ఓ భారీ రికార్డు చేరింది. హిట్ మ్యాన్ అంతర్జాతీయ క్రికెట్‌లో కెప్టెన్‌గా 100 విజయాలు పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్‌తో కలిసి అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన కెప్టెన్‌గా రికార్డు నెలకొల్పాడు. రోహిత్ ఇప్పటివరకు (బంగ్లాతో మ్యాచ్) 138 మ్యాచ్‌ల్లో భారత కెప్టెన్‌గా వ్యవహరించి 100 విజయాలు సాధించాడు. రోహిత్ సారథ్యంలో టీమిండియా 33 మ్యాచ్‌ల్లో ఓడింది. మూడు మ్యాచ్‌లు డ్రా కాగా.. ఓ మ్యాచ్ టై అయ్యింది. కెప్టెన్‌గా రోహిత్ సాధించిన 100 విజయాల్లో 50 టీ20ల్లో వచ్చినవి కాగా.. 38 వన్డేల్లో, 12 టెస్ట్‌ల్లో వచ్చాయి. కెప్టెన్‌గా రోహిత్ విజయాల శాతం 70కి పైగా ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్‌కు ముందు రికీ పాంటింగ్ ఒక్కడే ఈ స్థాయి విన్నింగ్ పర్సంటేజీతో విజయాలు సాధించాడు. ఓ విషయంలో పాంటింగ్‌తో పోలిస్తే రోహితే గ్రేట్ అని చెప్పాలి. పాంటింగ్ 28 ఏళ్ల వయసులో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టి ఈ స్థాయి విజయాలు సాధిస్తే.. హిట్ మ్యాన్ 30 ఏళ్ల తర్వాత టీమిండియా కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించి విజయాల సెంచరీ పూర్తి చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 30 ఏళ్ల వయసు తర్వాత 100 విజయాలు సాధించిన ఏకైక కెప్టెన్‌గానూ హిట్ మ్యాన్ రికార్డు నెలకొల్పాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక విజయాలు సాధించిన కెప్టెన్ల జాబితాలో రికీ పాంటింగ్ అగ్రస్థానంలో ఉన్నాడు. రికీ తన కెరీర్‌లో ఆసీస్‌కు 324 మ్యాచ్‌ల్లో సారథ్యం వహించి 220 మ్యాచ్‌ల్లో గెలిపించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 200కు పైగా విజయాలు సాధించిన ఏకైక కెప్టెన్ పాంటింగ్ మాత్రమే. పాంటింగ్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక విజయాలు సాధించిన ఘనత టీమిండియా మాజీ కెప్టెన్ ఎం?ఎస్ ధోనికి దక్కుతుంది. ధోని 332 మ్యాచ్‌ల్లో టీమిండియా కెప్టెన్ వ్యవహరించి 178 ?మ్యాచ్‌ల్లో గెలిపించాడు. ధోని తర్వాత విరాట్ కోహ్లి (135) అత్యధికంగా టీమిండియాను గెలిపించాడు.

2017లో మొదలైన రోహిత్ ప్రస్తానం

2017లో తొలిసారి టీమిండియా కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన రోహిత్.. 2021-22లో టీమిండియా ఆల్ ఫార్మాట్ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. రోహిత్ సారథ్యంలో టీమిండియా గతేడాది టీ20 వరల్డ్‌కప్ గెలిచింది. రోహిత్ టీమిండియాను 2023 వన్డే వరల్డ్‌కప్, 2021-2023 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేర్చాడు. మ్యాచ్ విషయానికొస్తే.. ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్ తొలి విజయం? సాధించింది. దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో నిన్న జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్.. తౌహిద్ హృదయ్ వీరోచిత శతకంతో (100) పోరాడటంతో 49.4 ఓవర్లలో 228 పరుగులు చేసింది. హృదయ్‌కు జాకిర్ అలీ (68) సహకరించాడు. ఈ మ్యాచ్‌లో షమీ ఐదు వికెట్లు తీసి బంగ్లా పతనాన్ని శాశించాడు. అనంతరం శుభ్‌మన్ గిల్ (101) అజేయ శతకంతో చెలరేగడంతో భారత్ మరో 3.3 ఓవర్లు మిగిలుండగానే లక్ష్యాన్ని చేరుకుంది. రోహిత్ శర్మ (41) తన సహజ శైలిలో బ్యాట్‌ను ఝులిపించగా.. కేఎల్ రాహుల్ (41 నాటౌట్) సిక్సర్ కొట్టి భారత్‌ను గెలిపించాడు.

11000 పరుగుల క్లబ్‌లో రోహిత్

ఈ మ్యాచ్‌లో రోహిత్ వన్డేల్లో 11000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. విరాట్ తర్వాత వన్డేల్లో అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఈ ఘనతను కోహ్లి 222 ఇన్నింగ్స్‌ల్లో సాధించగా.. రోహిత్‌కు 261 ఇన్నింగ్స్‌లు పట్టింది.

# వారిద్దరు బాగా ఆడారు.. అయినా క్రెడిట్ మా వారికే దక్కుతుంది: రోహిత్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా ఘనంగా బోణీ కొట్టింది. దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో నిన్న (ఫిబ్రవరి 20) జరిగిన మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో భారత్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో స్థాయికి తగ్గట్టుగా రాణించింది. ఫీల్డింగ్‌లో నిరాశపరిచినా బౌలర్లు, బ్యాటర్లు టీమిండియాకు విజయం చేకూర్చారు. మ్యాచ్ అనంతరం భారత కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ.. బంగ్లాదేశ్‌ను ఓడించడంపై సంతృప్తి వ్యక్తం చేశాడు. బంగ్లా బ్యాటర్లు హృదయ్, జాకిర్ అలీ అద్భుతంగా ఆడారని ప్రశంసించాడు. వారిద్దరు మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పారని అభినందించాడు. షమీ ఐదు వికెట్ల ప్రద?ర్శనను కొనియాడాడు. ఇలాంటి ప్రదర్శనల కోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్నామని అన్నాడు. షమీ సామర్థ్యం గురంచి తెలుసని చెప్పాడు. జట్టుకు అవసరమైన ప్రతిసారి షమీ అద్భుత ప్రదర్శనలతో ముందుకొస్తాడని కితాబునిచ్చాడు. శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్‌ను కూడా ప్రశంసించాడు. గిల్ నుంచి ఇలాంటి ప్రదర్శనలు ఆశ్చర్యానికి గురి చేయవని అన్నాడు. గిల్ స్థాయి ఏంటో తమకు తెలుసని తెలిపాడు. అతనో క్లాసికల్ ప్లేయర్ అని కొనియాడాడు. గిల్ చివరి వరకు క్రీజ్‌లో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశాడు. అక్షర్ హ్యాట్రిక్‌ను నేలపాలు చేయడంపై స్పందిస్తూ.. అది చాలా సులభమైన క్యాచ్. నా స్థాయి క్రికెటర్ అలాంటి క్యాచ్‌ను తప్పక పట్టుకోవాలి. కానీ దురదృష్టవశాత్తు అలా జరుగలేదు. సునాయాసమైన క్యాచ్‌ను వదిలేసినందుకు చింతిస్తున్నాను. అక్షర్ హ్యాట్రిక్ మిస్ అయినందుకు చాలా బాధేసింది.

రేపు అతన్ని డిన్నర్‌కు తీసుకెళ్తానంటూ నవ్వులు పూయించాడు. పిచ్ తీరుపై ?స్పందిస్తూ.. ఊహించిన దానికంటే నిదానంగా ఉందని అన్నాడు. తర్వాతి మ్యాచ్‌లో కూడా పిచ్ ఇలాగే ఉంటుందని చెప్పలేమని తెలిపాడు. ఒక్క మ్యాచ్‌తోనే పిచ్‌ను అంచనా వేయడం కష్టమని పేర్కొన్నాడు.

ముందుగా పిచ్ ఇలా ఉంటుందని చెప్పడానికి నేను క్యూరేటర్‌ను కాదని జోక్ చేశాడు. మొత్తంగా జట్టు ప్రదర్శనపై సంతృప్తి వ్యక్తం చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీ లాంటి మెగా టోర్నీల్లో ఒత్తిడి ఉంటుందని, జట్టుగా మేము దాన్ని అధిగమించగలమని విశ్వాసం వ్యక్తం చేశాడు. కాగా, నిన్నటి మ్యాచ్‌లో భారత్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్.. తౌహిద్ హృదయ్ వీరోచిత శతకంతో (100) పోరాడటంతో 49.4 ఓవర్లలో 228 పరుగులు చేసింది. హృదయ్‌కు జాకిర్ అలీ (68) సహకరించాడు.

35 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో ఉండిన బంగ్లాదేశ్‌కు ఈ ఇద్దరు గౌరవప్రదమైన స్కోర్‌ను అందించారు. భారత బౌలర్లలో షమీ ఐదు వికెట్లు తీసి బంగ్లా పతనాన్ని శాశించాడు. అనంతరం శుభ్‌మన్ గిల్ (101) అజేయ శతకంతో చెలరేగడంతో భారత్ మరో 3.3 ఓవర్లు మిగిలుండగానే లక్ష్యాన్ని చేరుకుంది. రోహిత్ శర్మ (41) తన సహజ శైలిలో బ్యాట్‌ను ఝులిపించగా.. కేఎల్ రాహుల్ (41 నాటౌట్) సిక్సర్ కొట్టి భారత్‌ను గెలిపించాడు. భారత ఇన్నింగ్స్‌లో విరాట్ (22), శ్రేయస్ (15), అక్షర్ (8) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. భారత్ తమ తదుపరి మ్యాచ్‌లో దాయాది పాకిస్తాన్‌ను ఢీకొంటుంది. ఈ మ్యాచ్ మార్చి 23న దుబాయ్‌లోనే జరుగుతుంది.



# సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గుడ్‌న్యూస్..



ఐపీఎల్-2025 సీజన్‌కు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు శుభవార్త అందింది. కాలి మడమ గాయంతో బాధపడుతున్న ఆస్ట్రేలియా కెప్టెన్, ఎస్‌ఆర్‌హెచ్ సారథి ప్యాట్ కమ్మిన్స్ .. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ ఆరంభసమయానికి పూర్తి ఫిట్‌నెస్ సాధించనున్నట్లు తెలుస్తోంది. ఈ గాయం కారణంగానే కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీకి సైతం కమ్మిన్స్ దూరమయ్యాడు. అయితే త్వరలోనే తన ప్రాక్టీస్‌ను మొదలు పెట్టనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కమ్మిన్స్ స్పష్టం చేశాడు. "చీలమండ గాయం నుంచి కోలుకుంటున్నాను. ఇదేమి మరీ అంత పెద్ద గాయమేమి కాదు. నా గాయం గురించి బయట వినిపిస్తున్న వార్తలు ఏవీ నిజం కాదు. పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి ఆరు వారాల సమయం అవసరం లేదు. ఈ గాయం నుంచి కోలుకోవడానికి కాస్త విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే ఛాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉన్నాను. త్వరలోనే బౌలింగ్ ప్రాక్టీస్‌ను మొదలు పెడతాను. ఐపీఎల్ సమయానికి సిద్దంగా ఉంటాను. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్, తర్వాత జరిగే టెస్ట్ మ్యాచ్ లకు ఐపీఎల్ చాలా మంచి సన్నాహకంగా ఉంటుంది అని కమ్మిన్స్ పేర్కొన్నాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికాతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో తలపడనుంది. ఈ డబ్ల్యూటీసీ ఫైనల్ పోరు లార్డ్స్ వేదికగా జూన్ 11 నుంచి ప్రారంభం కానుంది.

**తొలి సీజన్‌లోనే అదుర్స్..**

కాగా ఐపీఎల్-2024 మినీ వేలంలో కమ్మిన్స్‌ను రూ. 20.5 కోట్ల భారీ ధరకు సన్‌రైజర్స్ కొనుగోలు చేసింది. తన ధరకు తగ్గ న్యాయం కమ్మిన్స్ చేశాడు. గతేడాది సీజన్‌లో అతడి సారథ్యంలోని ఎస్‌ఆర్‌హెచ్ రన్నరప్‌గా నిలిచింది. కమ్మిన్స్ బ్యాటింగ్, బౌలింగ్ పరంగా రాణించాడు.దీంతో ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు, ఫ్రాంచైజీ కమ్మిన్స్‌ను రూ.18 కోట్లకు ఎస్‌ఆర్‌హెచ్ రిటైన్ చేసుకుంది. ఇక ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. సన్‌రైజర్స్? తమ తొలి మ్యాచ్‌లో మార్చి 23న హైదరబాద్ వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో తలపడనుంది.

ఐపీఎల్-2025కు ఎస్‌ఆర్‌హెచ్ జట్టు: పాట్ కమిన్స్(కెప్టెన్), హెన్రిచ్ క్లాసెన్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ షమీ, హర్షల్ పటేల్, ఇషాన్ కిషన్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపా, అథర్వ తైదే, అభినవ్ మనోహర్, సిమర్జీత్ సింగ్, జీషన్ అన్సారీ, జయదేవ్ ఉనద్కత్, బ్రైడన్ కార్సే, కమిందు మెండిస్, అనికేత్ వర్మ, ఎషాన్ మలింగ, సచిన్ బేబీ

# ముంబైపై ప్రతీకారం తీర్చుకున్న విదర్భ..

## వరుసగా రెండో సీజన్‌లో ఫైనల్లోకి ఎంట్రీ



రంజీ ట్రోఫీ 2024-25 చివరి అంకానికి చేరింది. ఈ సీజన్‌లో తొలి ఫైనల్ బెర్త్ అధికారికంగా ఖరారైంది. రెండో సెమీఫైనల్లో ముంబైని ఓడించి విదర్భ వరుసగా రెండో సీజన్‌లో ఫైనల్‌కు చేరింది. గత సీజన్ ఫైనల్లో ముంబై చేతిలో ఎదురైన పరాభవానికి విదర్భ ఈ సీజన్ సెమీస్‌లో ప్రతీకారం తీర్చుకుంది. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ మైదానంలో జరిగిన సెమీ ఫైనల్లో ముంబైపై విదర్భ 80 పరుగుల తేడాతో గెలుపొందింది. విదర్భ నిర్దేశించిన 406 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై 325 పరుగులకు ఆలౌటైంది. హర్ష్ దూబే 5, యశ్ ఠాకూర్, పార్థ్ రేఖడే తలో రెండు వికెట్లు తీసి ముంబైని దెబ్బకొట్టారు. ముంబై ఇన్నింగ్స్‌లో ఎవ్వరూ భారీ స్కోర్లు చేయలేదు. ముంబై ఓటమి ఖరారైన తర్వాత శార్దూల్ ఠాకూర్ (66) అర్ద సెంచరీ సాధించాడు. షమ్స్ ములానీ (46) సాయంతో శార్దూల్ ముంబైని గట్టెక్కించే ప్రయత్నం చేశాడు. స్టార్ బ్యాటర్లు అజింక్య రహానే (12), శివమ్ దూబే (12), సూర్యకుమార్ యాదవ్ (23) తక్కువ స్కోర్లకే ఔటయ్యారు. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో ఆకాశ్ ఆనంద్ 39 పరుగులకు ఔటయ్యాడు. యువ ఆటగాళ్లు ఆయుశ్ మాత్రే (18), సిద్దేశ? లాడ్ (2) నిరాశపరిచారు. ఆఖర్లో తనుశ్ కోటియన్ (26), మోహిత్ అవస్తి (26), రాయ్‌స్టన్ డయాస్ (23) కంటితడుపు చర్యగా బ్యాట్‌ను ఝులిపించారు. ఈ మ్యాచ్‌లో విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 383 పరుగులకు ఆలౌటైంది. ధృవ్ షోరే (74), దినిశ్ మాలేవార్ (79), యశ్ రాథోడ్ (54) అర్ద సెంచరీలతో రాణించగా.. కరుణ్ నాయర్ (45), కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (34) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అథర్వ తైడే 4, పార్థ్ రేఖడే 23, హర్ష్ దూబే 18, భూటే 11, యశ్ ఠాకూర్ 3 పరుగులు చేసి ఔట్ కాగా.. దర్శన్ నల్కండే 12 పరుగులతో అజేయంగా నిలిచాడు. ముంబై బౌలర్లలో శివమ్ దూబే ఐదు వికెట్లతో రాణించగా.. షమ్స్‌ములానీ, రాయ్‌స్టన్ డయాస్ తలో రెండు, శార్దూల్ ఠాకూర్ ఓ వికెట్ తీశారు. అనంతరం బరిలోకి దిగిన ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 270 పరుగులకే ఆలౌటైంది. స్టార్ బ్యాటర్లు, టీమిండియా ప్లేయర్లు అజింక్య రహానే (18), సూర్యకుమార్ యాదవ్ (0), శివమ్ దూబే (0) దారుణంగా విఫలమయ్యారు. ఆకాశ్ ఆనంద్ (106) అద్భుతమైన పోరాటపటిమ కనబర్చి సూపర్ సెంచరీతో ముంబై పరువు కాపాడాడు. ఆకాశ్ ఆనంద్‌కు సిద్దేశ్ లాడ్ (35), శార్దూల్ ఠాకూర్ (37), తనుశ్ కోటియన్ (33) కాసేపు సహకరించారు. విదర్భ బౌలర్లలో పార్థ్ రేఖడే 4, యశ్ ఠాకూర్, హర్ష్ దూబే తలో 2, దర్శన్ నల్కండే, భూటే చెరో వికెట్ పడగొట్టారు. 113 పరుగుల తొలి ఇన్నింగ్స్ లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన విదర్భ.. 292 పరుగులకు ఆలౌటై ముంబై ముందు కొండంత లక్షాన్ని ఉంచింది. యశ్ రాథోడ్ 151 పరుగులు చేసి విదర్భ ఇన్నింగ్స్‌కు జీవం? పోశాడు. యశ్‌కు కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (52) సహకరించాడు. వీరిద్దరి నుంచి ఈ స్థాయి ఇన్నింగ్స్‌లు రాకపోయుంటే విదర్భ ముంబై ముందు ఇంత భారీ లక్ష్యాన్ని ఉంచలేకపోయేది. విదర్భను రెండో ఇన్నింగ్స్‌లో షమ్స్ ములానీ దెబ్బకొట్టాడు. ఈ ఇన్నింగ్స్‌లో ములానీ ఆరు వికెట్లు తీశాడు. తనుశ్ కోటియన్ 3, శార్దూల్ ఠాకూర్ ఓ వికెట్ పడగొట్టారు. గుజరాత్‌తో జరుగుతున్న తొలి సెమీఫైనల్ డ్రా దిశగా సాగుతున్నప్పటికీ.. తొలి ఇన్నింగ్స్‌లో లభించిన లీడ్ (2 పరుగులు) ఆధారంగా కేరళ ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకుంది. రంజీల్లో కేరళ ఫైనల్‌కు చేరనుండటం ఇదే మొదటిసారి. ఈ సీజన్ ఫైనల్లో విదర్భ, కేరళ తలపడనున్నాయి.

## జాతీయ విద్యా విధానాన్ని ఆమోదించేది లేదు



చెన్నై : జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) -2020 మరియు త్రిభాషా విధానాన్ని డిఎంకె ఎప్పటికీ ఆమోదించదని తమిళనాడు డిప్యూటీ సిఎం స్టాలిన్ పునరుద్ఘాటించారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలపై శుక్రవారం ఆయన పై విధంగా స్పందించారు. తమ రాష్ట్ర ఆర్థిక హక్కుల కోసం పోరాడుతున్నామని, తమళనాడు విద్యార్థుల కోసం నిధులను కోరుతున్నామని అన్నారు. ఇన్నేళ్లుగా రూ.2,150 కోట్ల నిధులను ఇస్తున్నామని, ఇప్పుడు ఎన్ఎపి, త్రిభాషా విధానాన్ని ఆమోదించాలని కేంద్రం ఒత్తిడి తీసుకువస్తోందని అన్నారు. త్రిభాషా విధానానికి తాము పూర్తి వ్యతిరేకమని, ఎప్పటికీ ఆమోదించమని స్పష్టం చేశారు. తమిళనాడు వంటి రాష్ట్రంలో భాష కోసం ప్రజలు ప్రాణాలు అర్పించారని అన్నారు. ఈ అంశంపై ఎవరు రాజకీయాలు చేస్తున్నారో ప్రజలకు తెలుసునని విమర్శించారు. తమ రాష్ట్రానికి 'సమగ్ర శిక్ష' పథకం కింద నిధులను విడుదల చేయాలంటూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రధాని మోడీకి లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఎన్ఇపి 2020లో పేర్కొన్న త్రిభాషా విధానాన్ని అమలు చేసేంతవరకు రాష్ట్రానికి నిధులు విడుదల చేయబోమని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన ప్రకటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు స్టాలిన్ ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖపై ధర్మేంద్ర ప్రధాన్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఎన్ఇపి-2020 రాష్ట్రంపై ఏ భాషనూ విధించడం లేదని అన్నారు. వచ్చే ఏడాది తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో రాజకీయ ప్రయోజనాల కోసం బిజెపి ఈ వైఖరి తీసుకుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## మిర్చి రైతుల సమస్యలపై కేంద్రం కీలక భేటీ

న్యూఢిల్లీ : మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించి కేంద్ర వ్యవసాయ శాఖ శుక్రవారం కీలక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఢిల్లీలోని కృషి భవన్‌లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో ఈ భేటీ కొనసాగుతోంది. మిర్చి రైతులకు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా మద్దతు ధర కల్పించే విషయంపై సమావేశంలో చర్చిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలు, ఏపీ నుంచి మిర్చి ఎగుమతికి ఉన్న మార్గాలపై భేటీలో చర్చ కొనసాగుతోంది. అయితే ఏపీ రైతులతోపాటు తెలంగాణ రైతుల మిర్చిని కూడా కేంద్రం కొనుగోలు చేస్తుందా.. లేదా అనే దానిపై



స్పష్టత లేదు. ఈ భేటీలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ పేరుతో 50కోట్ల దోపిడీకి? కాంగ్రెస్ ప్లాన్

పెద్దపల్లి: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే కేంద్ర బడ్జెట్‌పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్రమంత్రి బండి సంజయ్ నేడు పెద్దపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎల్ఆర్ఎస్ పేరుతో రూ.50వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తారా?. ఎన్నికల సమయంలో మీరు ఇచ్చిన హామీ ఇదే(ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని కాంగ్రెస్ నేతలు మాట్లాడిన వీడియో). ఇప్పుడు ఎందుకు మాట మార్చుతున్నారు?. కాంగ్రెస్ పార్టీ బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో అంటూ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో కేంద్ర బడ్జెట్‌పై ద?మ్ముంటే బహిరంగ చర్చకు రండి. మీకు చేతనైతే బీసీ రిజర్వేషన్లపై టెన్ జనపథ్ ఎదుట ధర్నా చేయండి. కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి. ఈ ఎన్నికల్లో కచ్చితంగా బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 27న మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్-



కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలతోపాటు వరంగల్- ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి.

## తప్పుడు కేసుపై డీజీపీకి పేర్ని నాని ఫిర్యాదు

గుంటూరు,: తనపై తప్పుడు కేసు నమోదు అయిన విషయాన్ని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) డీజీపీకి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు శుక్రవారం ఫిర్యాదు చేస్తూ డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు ఓ లేఖ రాశారు. గిట్టుబాటు ధర లేక ఆందోళనలో ఉన్న గుంటూరు మిర్చి రైతులను బుధవారం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శించిన సంగతి తెలిసిందే. ఆయన జగన్, మరికొందరు వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారంటూ నల్లపాడు పీఎస్‌లో టీడీపీ నేతలు

# గుంటూరు జి జి హెచ్ లో జీబీఎస్ టెర్రర్



గుంటూరు (జనం) రిపోర్టర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీబీఎస్ ఎఫ్సీ మరణాలు పెరుగుతుండడంతో భయాందోళనలను పెంచుతోంది. ఈ వ్యాధి సోకి ఇప్పటికే ఇద్దరు మరణించారని వైద్య అధికారులు జిజిహెచ్ సూపర్నెంట్ ఎస్ఎస్వీ రమణ సూపర్నెంట్ మరియు అధికారులు వెల్లడించారు. మరణాలు, కేసులు పెరగడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై వివరణ కోరగా గుంటూరు జి జి హెచ్ సూపర్నెంట్ ఎస్ఎస్సి రమణ మాట్లాడుతూ ప్రజలు అభయాందోళనలు చెందొద్దని ఇది కేవలం వైరస్ కాదని వాళ్ళ బాడీ లో ఉన్నటువంటి సమస్యల వల్ల తినే ఆహారం తాగే నీరు వల్ల వాళ్లకి షుగర్ ఉన్న డిపి ఉన్న ఇది ఒక రకంగా వాళ్ళల్లో వ్యాప్తి చెంది జ్వరం రూపంలో కండరాలు పట్టేయడం ఈ విధంగా మనిషిని చికెన్ గున్యా వ్యాధి లక్షణాలతో మొదలయ్యి మనిషికి వారి సమస్యలు వలన కిడ్నీ సమస్యలు గానీ ఇతర ఏ సమస్యలు ఉన్న వారికి ఇది తొందరగా సోకే అవకాశం ఉందని దీని గురించి ఎవరు అపోహలు పెంచుకోవద్దని దీనికి తగ్గ మన జిజిహెచ్ లో అన్ని రకాలుగా వైద్యం అందిస్తున్నామని ప్రభుత్వం వారు కూడా దీనికి అన్ని విధాల సహకరిస్తున్నారని ఏ వ్యక్తికి కష్టం వచ్చినా ప్రభుత్వం వెంటనే స్పందిస్తుందని వారిని పూర్తిగా రికవరీ అయ్యేవరకు మన జనరల్ హాస్పిటల్ లో అన్ని విధాలుగా వారికి ఎంత ఖర్చయినా ప్రభుత్వం బరాయిస్తుందని దీని గురించి భయం ఆందోళన చెందొద్దని ఎంత ఖర్చయినా వైద్యాధికారులంగం సిద్ధంగా ఉన్నామని వారి పూర్తి రికవరీ అయ్యే వరకు 24 గంటలు అబ్జర్వేషన్ లో ఉంచుతున్నామని తెలియపరిచారు గుంటూరు జిల్లాలో మొదటి గా ఏడుజీబీఎస్ కేసు నమోదైంది. వారిలో ఇద్దరు వారికున్న బాడీ ఇన్ఫెక్షన్స్ వల్ల ఇద్దరు చనిపోవడం జరిగిందని చెప్పారు వారి వయసుకు కావటం వారికి గతంలో కిడ్నీల వ్యాధి ఇతర ఇతర సమస్యలు ఉండటం వలన వారి ఆవేదన పడి చనిపోవడం జరిగిందని సూపర్నెంట్ తెలపడం జరిగింది చనిపోయిన వారు ఇద్దరు మహిళలు మహిళకు జీబీఎస్ వ్యాధి సోకింది. ఆమెకు జీజీహెచ్ లో చికిత్స అందిస్తున్నారు. వారు వ్యాధి తీవ్రత ఎక్కువ అవ్వటం వలన చనిపోవడం జరిగిందని వివరించడం జరిగింది జీబీఎస్ (గుయిలెన్-బారే సిండ్రోమ్) కేసు లు నమోదు అవుతున్నాయి ప్రస్తుతం మరల జిజిహెచ్ లో 7 కేసులు ఉన్నాయి ప్రజలు ఎవరు కూడా ఆందోళన ఉండవలసిన అవసరం లేదు పూర్తి ఆరోగ్యంగా కోలుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

# ఉపాధికి ఊతమివ్వని ఉత్పాదక రంగం



భారత దేశంలో 50% మంది స్వయం ఉపాధి రంగంలో ఉపాధి పొందుతున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికమని ఐఎస్ఒ నివేదించింది. ఒకరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి చూసుకోవాలని మన నేతలు నిత్యం చేసే ప్రచారాన్ని చూసి ఇది మంచిదే అని అనుకోడానికి లేదు. ఎందుకంటే భారతదేశంలో ముఖ్యంగా స్వయం ఉపాధి రంగం దారుణంగా ఉంది. స్వయం ఉపాధి రంగంలో స్థిరపడాలనుకునే వారికి సపోర్ట్ ఉండదు. ఉద్యమిమిత్ర, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, గోపాలమిత్ర, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, ప్రధాన మంత్రి సంచాయిని యోజన అన్నీ దండగమారి పథకాలే. 2022 లెక్కల ప్రకారం ఉద్యోగం పొందిన భారతీయుడు సగటున నెలకు 19,000 రూపాయల వేతనం పొందుతుంటే, స్వయం ఉపాధి రంగంలో సగటు భారతీయుడు రూ.11,973 మాత్రమే ఆదాయం పొందుతున్నారు.క్యాజువల్ కార్మికులు సగటున నెలకు కేవలం రూ.8,267 మాత్రమే వేతనం పొందుతున్నాడు. ఇందులో కూడా స్త్రీ పురుషుల మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉంటుంది. ముఖ్యంగా స్వయం ఉపాధి రంగంలో స్త్రీలు ఆదాయం మరీ తక్కువగా వస్తుంది. వాస్తవానికి వారి కష్టాన్ని లెక్కించడం లేదు. భారతదేశంలో యువత ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొనే రేటు అంటే శ్రామికశక్తి భాగస్వామ్య రేటు(లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు) కూడా గణనీయంగా తగ్గిపోతుంది. 2000 సంవత్సరంలో ఈ రేటు 54% ఉండగా, 2022 నాటికి 42 శాతానికి పడిపోయింది. శ్రామికశక్తి భాగస్వామ్య రేటు అంటే ఆర్థిక వ్యవస్థలో పనిచేస్తున్న 16-64 సంవత్సరాల వయస్సు గల శ్రామిక జనాభాలో ఉపాధి కోరుకునే వారి జనాభా శాతం. ఇది ఒక కీలకమైన ఆర్థిక సూచిక. గత రెండు దశాబ్దాలుగా ఇది గణనీయంగా పడిపోయింది. జనాభాలో కార్మికుల సంఖ్య కూడా 2000 సంవత్సరంలో 60.2 శాతం నుంచి 2022 నాటికి 52.9 శాతానికి పడిపోయింది. కార్మిక భాగస్వామ్య రేటు కూడా పురుషుల కన్నా మహిళల్లో ఎక్కువపడిపోయింది. 2000 %- % 2022 మధ్య పురుషుల్లో ఇది 8.1% పడిపోగా, మహిళల్లో 14.4 శాతం పడిపోయింది. 20002019 సంవత్సరాల మధ్య మొత్తం ఉద్యోగాల్లో నైపుణ్యాలు గల ఉద్యోగాలు పెరుగుతూ వచ్చాయి. మరోవైపు చిన్నతరహా పరిశ్రమలకు ప్రోత్సాహం కరువయ్యింది.

బ్యాంకుల నుండి అరువు పుట్టాలంటే డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఉండాలి, సిబిల్ రేటింగ్ ఉండాలి, బ్యాంక్ అధికారులతో సత్సంబంధాలు ఉండాలి, లిక్విడ్ షూరిటీ ఉండాలి. దాదాపు ఎనభై శాతం దరఖాస్తులు తిరస్కరించపడుతున్నాయి. ప్రజాధనంతో లావాదేవీలు జరిపే ఈ బ్యాంకులు బడా పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులతో బంధం ఉన్న వారికి లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేస్తున్నారు. వాటిని వసూళ్లు చేయలేక, కనీసం వారిని ప్రశ్నించడం కూడా చేతకాక ప్రజాధనాన్ని ప్రభుత్వం మాఫీ చేస్తున్నారు. సామాన్యుల విషయంలో బ్యాంకులు ప్రవర్తించే తీరు దారుణంగా ఉంటుంది. రైతులు, కిరాణా వ్యాపారస్తులు, చిన్న పారిశ్రామికవేత్తలు తాము చెల్లించాల్సిన వాయిదా సక్రమంగా లేకపోతే విరుచుకుపడే బ్యాంకులు బడాబాబుల పారు బకాయిల విషయంలో ఎందుకు నోరు మెదపలేదు. ప్రతి రోజూ కనీసం పది నుంచి ఇరవై వరకు చిన్న, మధ్య తరహా పరిశ్రమలను మూసివేస్తున్నట్టు లేదా వేలం వేస్తున్న ప్రకటనలు హిందూ పత్రికలో కనిపిస్తాయి. ఒక్క హిందూ దినపత్రిక దక్షిణ భారత ఎడిషన్‌లో నెలకు వెయ్యికి పైగా పరిశ్రమలకు ఉరితాడు వేస్తున్నట్టు బ్యాంకుల ప్రకటనలు కనిపిస్తాయి. మొత్తం ఆంగ్ల పత్రికల్లో ప్రకటనలు లెక్కిస్తే ఈ సంఖ్య 2000 కి తక్కువేమీ కాదు. కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమల తాము అందిస్తున్న సహకారం చాలా ఉందని, బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్, అనుపమ్ ఖేర్ ఫోటోతో పూర్తి పేజీ ప్రకటనలతో అప్పుడప్పుడు దేశంలోని అన్ని భాషలలో గొప్పగా చెబుతుంటుంది. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు గొప్ప అవకాశం అంబుడ్స్‌మెన్ ఈ తరహా విధానమని, తక్షణ పరిష్కారానికి వినియోగించుకోవాలని రిజర్వు బ్యాంకు తరపున ప్రకటనలలో సారాంశంగా ఉంటుంది. పై ప్రకటనలలో వాగాడంబరం తప్ప చిన్న పరిశ్రమలు నెలకొల్పే వారికి ప్రోత్సాహకాలు ఏమీ లేవని తేలుతున్నది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక ఓ లెక్క ప్రకారం 60 లక్షల చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతకు గురైనట్టు సమాచారం. పెద్ద నోట్ల రద్దు, కోవిడ్ కారణంగా ఈ సంఖ్య తీవ్రంగా పెరిగింది. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వీరికి ఒరిగింది ఏమీ లేదు. స్వయంకృషితో పది మందికి ఉపాధి కల్పించేందుకు ముందుకు వచ్చి పరిశ్రమలు స్థాపిస్తున్న వారికి ప్రోత్సాహం కరువవుతున్నది.

# షేర్ ట్రేడర్ల ఎదురీత



నేటి యువత షేర్ మార్కెట్‌లో చేస్తున్న తప్పిదాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. ఎందుకంటే అవగాహ న, ఆలోచనలు లేక విషయంపై పట్టు సంపూర్ణంగా లేకపోవడం ఆపై చేతులు కాల్చుకోవడం జరుగు తుంది. అనేక విభాగాల్లో యువ పెట్టుబడిదారులు షేర్ మార్కెట్లో స్థిరత్వం కోల్పోవడం జరుగుతుంది. షేర్ మార్కెట్‌పై కనీస అవగాహన లేకపోవడం అందుకు ప్రధాన కారణం. ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిందనే భావనతో నేటి కాలంలో ప్రతి వ్యక్తి ఊహ నిజమే అని చెప్పవచ్చు. ఎందుకంటే విస్తృత ప్రపంచంలో అనేక విషయాలపై ఒక వ్యక్తి సమగ్రమైనటువంటి విషయాన్ని గ్రహించే అవకాశాలు అనేకంగా ఉన్నాయి. ఏ మార్గం అయితే తనను ఒక ఉన్నత మార్గంలో ప్రయాణింప చేస్తుందో అనేది మాత్రం తన సొంత నిర్ణయంగా మారుతుంది. నిత్య అన్వేషిగా అనేకమైన విషయాలపై వ్యక్తి తన నూతన ఆవిష్కరణకు చేరువ కావాలని ప్రయత్నం జరుగుతుంది. ఆ దిశగా యువత అనేక రకాలుగా ప్రయత్నం చేస్తుంది. ఏదైన ఒక దేశ సంపద ఒక కోణంలో పరిశీలిస్తే అది యువత మేధస్సే ప్రధానం అని చెప్పవచ్చు. మరి కొందరు యువత ఏ మార్గంలో ప్రయాణిస్తుందో ఒక్కసారి తెలుసుకుందాం. ఆశ ఆశ ఆశ కష్టించి పని చేయడం ద్వారానే ఒక నిర్మాణాత్మకమైన స్థానాన్ని సాధించు కోవడానికి అవకాశం భవిష్యత్‌లో ఎక్కువగా ఉంటుంది. కానీ ఆ విషయాన్ని గ్రహించక కొందరు యువత షేర్ మార్కెట్‌లో వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆచరిస్తున్న విధానం ఒక కోణంలో చూస్తే తాత్కాలిక ఆలోచనలు, పోటీ ప్రపంచంలో వారిని నిత్యం వెంటాడుతున్న అనేక సంఘటనలు నిజాన్ని తెలుసుకోలేనటువంటి సందర్భాలు అనేకంగా ఉన్నాయి. ఏదైనా ఒక వస్తువు మూలం, దాని గత, భవిష్యత్తు పరిణామక్రమంపై అవగాహన సరిగా లేని కారణంగా అనేకమంది ఒక సందిగ్ధంలో కొట్టుమిట్టాడడం ఒక కారణం. దానికి తోడు ఆకర్షణీయమైన ప్రచార ప్రకటనలు, సామాజిక మాధ్యమాలు అందిస్తున్న విస్తృతమైన పోస్టింగుల ప్రభావం ప్రధానంగా ఉన్నది. అవును, నేటి యువత అనేక మంది షేర్ మార్కెట్‌లో చేస్తున్న తప్పిదాలు వారి భవిష్యత్ మార్గాలను ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. ఎందుకంటే అవగాహన, ఆలోచనలు లేక విషయంపై పట్టు సంపూర్ణంగా లేకపోవడం ఆపై చేతులు కాల్చుకోవడం జరుగుతుంది. అనేక విభాగాల్లో యువ పెట్టుబడిదారులు షేర్ మార్కెట్లో స్థిరత్వం కోల్పోవడం జరుగుతుంది. షేర్ మార్కెట్‌పై కనీస అవగాహన లేకపోవడం అందుకు ప్రధాన కారణం. ప్రపంచంలో పెట్టుబడి ప్రధాన మార్గాలను ఒక్కసారి పరిశీలిస్తే భూములు (రియల్ ఎస్టేట్), వ్యాపారం ఒక భాగం అయితే తమ పెట్టుబడితో సంపదను పెంచుకునే మరో మార్గం షేర్ మార్కెట్. ఉత్సాహవంతంగా యువత చేస్తున్న షేర్ మార్కెట్ వ్యాపారంలో వారు ప్రవేశించిన సమయంలో బుల్ మార్కెట్ ప్రభావంతో మరిన్ని అడుగులు ముందుకు వేస్తారు. ఆ సమయం మరింత ఉత్సాహంతో ముందుకు నడిపిస్తుంది. కానీ కష్టతరమైన కనిష్ట స్థాయిలో మార్కెట్ అనుకూల ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనే శక్తి లేకపోవడం ప్రధాన కారణంగా మారింది. మార్కెట్లో అప్ ట్రెండ్ ఏ విధంగా ఉంటుందో.. డౌన్ ట్రెండ్ కూడా ఉంటుందని విస్మరించడం గమనార్హం. సొంత వ్యాపారంలో గాని తెలిసిన వారికి డబ్బుని రుణంగా ఇచ్చే సమయంలో ఏ విధంగా ఆలోచిస్తారో ఆ విధంగా ఆలోచించకపోవడం జరుగుతుంది. ఫ్యూచర్స్‌లో అధిక మొత్తాల పెట్టుబడుల షేర్లను తక్కువ మొత్తానికి ఇన్వెస్టర్లకు అందించే వెసులుబాటు మార్గాలను కల్పిస్తున్నవి. ఇవి డబ్బులు సంపాదించడానికి కాకుండా డబ్బులు కాపాడుకోవడానికి ఉన్న అవకాశాలను వినియోగించుకునే విధానంపై ఆధారపడి ఉంటుంది. ఈక్విటీ షేర్‌లలో పెట్టిన పెట్టుబడి లో వచ్చే నష్టాలను అధిగమించడానికి వినియోగించుకునే మార్గంలో ఆప్షన్స్‌లో ఉన్న పెట్టుబడి అమ్మకాల ద్వారా సదరు పెట్టుబడిదారుడు స్థిరత్వాన్ని సంపాదించుకోవచ్చు. ఇది మార్కెట్‌పై అవగాహన ఉన్నప్పుడే జరుగుతుంది. కంపెనీల పెట్టుబడులను షేర్ మార్కెట్లో నడవడికను గమనించాలి. ఒక సంవత్సరంలో కనిష్ట, గరిష్ట హెచ్చుతగ్గులను అవి తాత్కాలికమా..! లేక స్థిరత్వంతో మనుగడ కొనసాగుతున్నాయా..! అనే వాటిపై వివిధ కోణాలలో పరిశీలించాలి. మార్కెట్ క్యాపిటలైజేషన్, పి ఇ రేషియో, ఇపిఎస్, ఆర్ఎస్ఐ ఇకపోతే ఐదు సంవత్సరాల డేటాతో పాటుగా కంపెనీ ఆస్తులు అప్పులు, లాభనష్టాల పట్టికలను గమనించాలి. ఏదేని ఒక కంపెనీ డివిడెండ్ ఇస్తుంది అంటే అది కంపెనీ లాభాలలో నుంచి వచ్చిన ప్రధాన మొత్తంగా భావించాలి. అలాంటి కంపెనీల షేర్లు కొన్ని మార్కెట్ ప్రభావాల పరిస్థితుల సందర్భంలో కనిష్ట స్థాయిలో ఉన్నప్పుడు ఆ షేర్లు కొనుక్కున్న పెట్టుబడిదారులు కొంతవరకు లాభసాటి మార్గంలో వెళు తున్నారని చెప్పవచ్చు. ఏదిఏమైనప్పటికీ షేర్ మార్కెట్‌పై ఒక నిర్మాణాత్మకమైనటువంటి అవగాహన ఉన్నప్పుడు, మార్కెట్‌ను ఇప్పటికప్పుడు పరిశీలిస్తూ మార్కెట్ హెచ్చుతగ్గులను చాకచక్యంగా అధిగమిస్తూ, ఒక కోణంలో దీర్ఘకాలికంగా పెట్టుబడులను కేంద్రీకరిస్తూ ముందుకు సాగినప్పుడే అనుకున్న ఫలితాలు సాధిస్తారు.


EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com